నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం | మే 10, 2024 | www.navatelangana.com

బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌కు 20 వేల మెజార్టీ ఖాయం : మాజీ ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-గీసుగొండ

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌కు 20వేల ఓట్ల మెజార్టీ ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పీడీ ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, లోక్ సభ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్నవారే నిజమైన కార్యకర్తలు మధ్యలో వచ్చినవారు మధ్యలేనే పోతారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ బలోపేతానికి కృషి చేసినవారే నిఖార్సైన కార్యకర్తలు అన్నారు. ఎన్నికలు నాలుగు రోజులు ఉండగా ఇప్పుడు మారే నాయకుల గురించి మాట్లాడటం వృథా అని వారి విజ్ఞతకే వదిలేద్దామన్నారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను విధ్వంసకరంగా మార్చిందన్నారు. ఆదరించి ఆశీర్వదించండి వరంగల్ ను అభివద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, కార్పొరేటర్లు గాదె బాబు, మనోహర్, సుంకరి మనిషా, శివకుమార్, వేణుగోపాల్ రెడ్డి, చింతం సదానందం, బోడకుంట్ల ప్రకాష్, గోలి రాజయ్య, జక్కు మురళీ, మంద రాజేందర్, సిరుసే శ్రీకాంత్, లెనిన్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు అండగా కాంగ్రెస్ : దొంతి



నవతెలంగాణ-చెన్నారావుపేట

కాంగ్రెస్ యువతకు అండగా ఉంటుందని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండలకేంద్రంలో ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బాపు నగర్ గ్రామ మాజీ సర్పంచ్ మంగమ్మ మేఘాతోపాటు 20 కుటుంబాలు గురువారం ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ కండువగప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతకు అవకాశాలు కల్పించడంలో ముందుంటుందన్నారు. మండలంలోని అవసరమైన సదుపాయాలు యువతలో నడిపిన కల్పించడం కోసం కావాల్సిన అవసరాలపై కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కేతుడి వీరారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమీర్ ఖాన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన తోపనపల్లి మాజీ సర్పంచ్



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, రైతు సమితి అధ్యక్షులతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టిలో చేరిన గ్రామ మాజీ సర్పంచ్ మహమ్మద్ ఫకీర్ మియ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంబటి వీర రెడ్డి, కాయతోజి కష్ణ, చుక్క సంపత్, కొంగర శ్రీధర్, మీరు, ఏలియా, జల్లి రమేష్, హరిత, భాస్కర్, బద్రి, చుక్క, చక్రపాణి, శ్రీను, సదానందంతో పాటు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు, డోర్నకల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్రావు, మండల పార్టీ అధ్యక్షులు భక్తి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, మండల నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, మహిపాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, ఎస్సీసెల్ జిల్లా నాయకులు కొత్తపెల్లి రత్నం, గ్రామ అధ్యక్షులు వర్రే సూరయ్య, చాగంటి నారాయణ,కుళ్ళ వెంకటయ్యవేముల గిరి, జంపాయ, చాగంటి తిరుమల్, రాజు, ఇంద్రసేనారెడ్డి, బండారు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించండి

- 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను శిబారాణి అనిల్



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీబారాణి అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. కడియం కావ్య గెలుపు కోరుతూ గురువారం 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లిలో 126,128వ బూత్‌ల్లో కాంగ్రెస్ శ్రేణులు విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ షిబారాణి అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటును అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ మండల అధ్యక్షుడు జన్ను సుధాకర్, సీనియర్ నాయకులు జన్ను అరుణాకర్, రాము, కుమార్, బోయిని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్ నగర్‌లో...

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎస్సార్ నగర్ లోని 119వ బూత్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మచ్చర్ల స్టాలిన్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, పార్టీ నాయకులు అడుప మహేష్, సౌరం అభిలాష్, పురాణం రవి, పైసా మహేష్, ఎండి షైమా, మంద శారద, బండారు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మారెపల్లి గెలుపు ఖాయం : బీఆర్ఎస్

నవతెలంగాణ-పర్వతగిరి

లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు ఖాయమని మాజీ జెడ్పీటీసీ, మేడిశెట్టి రాములు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు చింతపట్ల సోమేశ్వర్ రావు, ఎంపిటిసి మాదుగుల రాజు, మాజీ సర్పంచ్ గోనె సంపత్ విజయలక్ష్మిలు అన్నారు. గురువారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలు కానీ హామీలను చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల్లోనే పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోట్ల కిష్టయ్య, మాజీ ఎంపిటిసి రాయపూరం రమేష్, మెరుగు వెంకన్న, బరిగెల విజయ, శనిగరం శశిరేక, మాజీ ఉప సర్పంచ్ అదొండ బిక్షపతి, కంటేం ఏకాంతం, నాగుల బాబు, చిదురు తిరుపతి, సముద్రాల రాజన్న, కొండ వెంకటేశ్వర్లు రంగు కుమార్, నరెడ్ల చంద్రయ్య, నీరటి సదానందం, బోట్ల శ్రీకాంత్, బోట్ల భాస్కర్, పుల్లూరు రజినీకాంత్, చిన్నపెల్లి అజయ్, బోట్ల అఖిల్, అక్కల రాజు, అక్కల బాషా, బందారపు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

వరికొయ్యలకు నిప్పు పెడితే నష్టం



నవతెలంగాణ-కమలాపూర్

వరికొయ్యలకు నిప్పు పెడితే నేలకు ఊహించని భారీ నష్టం జరుగుతుందని డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ - (బీసీఐ) నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ క్షేత్ర సహాయకులు కంచం అనిల్ అన్నారు. గురువారం మండలంలోని శ్రీరాములపల్లి బీసీఐ రైతులకు వ్యవసాయ అనుబంధ కూలీ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వల్ల నేల సారంతో పాటు నేలకు మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోతాయని అన్నారు. వరికొయ్యలకు నిప్పు పెట్టడంతో పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు కాంచనకుంట్ల సమ్మిరెడ్డి, మోహన్, రాజిరెడ్డి, సాంబయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

- ఏఆర్ఓ, బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం అని ఏఆర్ఓ బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సెక్టార్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఆర్ఓ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా వరంగల్ పార్లమెంట్ పరిధిలోని వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వ హణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం వద్ద అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించాల్సిన విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఆర్ఓ మాట్లాడుతూ గత ఎన్ని కల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి సమస్యలు లేకుండా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సాఫీగా జరిగేలా చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ టీంలు అప్ర మత్తంగా విధులు నిర్వ హించాలన్నారు. సెక్టార్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.

శిక్షణ సామగ్రి, పోలింగ్ కు ముందు, తర్వాత, డిస్ట్రిబ్యూటర్, రిసెప్షన్ సెంటర్ల లో చేయాల్సిన, చేయకూడని, చెక్ లిస్ట్, హ్యాండ్ బుక్‌లు పంపిణీ చేశామన్నారు. ఎన్నికలు సజావు గా నిర్వహించడంలో సెక్టార్ అధికారుల భూమిక చాలా ముఖ్యమని అన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ స్టేషన్లపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి మౌళి క సదుపాయాలు సరిచూసుకోవాలని తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్‌కాస్టింగ్, పోలింగ్ స్టేషన్ నంబర్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలిం గ్ సిబ్బందికి కనీస వసతుల కల్పన విద్యుత్తు, మంచి నీటి, ఫర్నిచర్, టాయిలెట్స్, పోలింగ్ స్టేషన్ లలో సైనేజ్‌లు, వీల్‌చైర్లు ఉండేలా చూసుకోవాలన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు, భోజన ఇతర సౌకర్యాలు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి ఏర్పాటు చేస్తారని పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించినట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాలని ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి రాతలు ఉండకూడదని, 100 మీటర్ల పరిధిలో రాజకీయ పార్టీలకు సంబం ధించిన ఎలాంటి పోస్టర్లు, సామగ్రి ఉండకుండా చూడాలని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో సెక్టార్ కు చెందిన పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ అధికారులకు సామగ్రి పంపిణీ, తగు భద్రత (సెక్యూరిటీ) ఈవిఎంలు, వివి ఫ్యాట్ లు పోలింగ్ జరిగే కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లో సకాలంలో చేరాలని పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఓటర్ల నమోదు శాతం నివేదికను పంపించాలని పోలింగ్ టీం లు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని, పోల్ మెటీరి యల్ ను ప్రిసైడింగ్ అధికారికి మాత్రమే స్వాధీనం చేయాలని తెలిపారు. పోలింగ్ బూత్‌లకు పంప డానికి అవసరమైన బస్సులను ఏర్పాటు చేయా లని, పోలింగ్ సిబ్బంది ఈవీఎం, పోలింగ్ మెటీరి యల్ వాహనాలు ఎస్కార్ట్ తో బయలుదేరాలని స్పష్టం చేశారు.

పోలింగ్ కు ఒకరోజు ముందు పోలింగ్ అధికారులు సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా చూడడం తో పాటు వారికి వేసవి దష్ట్యా తగిన సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తహశీల్దార్ ఇక్బాల్, ఏ ఎల్ఎంటి లు సందీప్, కనకయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలపై ఒత్తిడి చేసైనా అభివృద్ధికి నిధులు తీసుకువస్తా

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య



నవతెలంగాణ-హనుమకొండ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేసిన వరంగల్ అభివృద్ధికి నిధులు తెస్తా అని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో గురువారం కడియం కావ్య మీట్ ద ప్రెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో వరంగల్ పార్లమెంట్ ప్రాంత అభి వద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకా రంలో పనిచేస్తానన్నారు.ప్రతి పనిలో ప్రజలను భాగస్వామ్యం చేసి, పూర్తిపారదర్శకత పాటిస్తాఅన్నారు. హైదరాబాద్, వరంగల్, భూపాలపల్లి నేషనల్ హైవేను ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించి, సిబీసీడీల ద్వారా పరిశ్రమలు నెలకొల్పడానికి కృషి చేస్తానని, రైతుల పొలాలకు నీళ్ల అందించేందుకు ప్రత్యేక శ్రద్ధచూపుతా అన్నారు. కాకతీయుల కాలం నాటి గొలుసుకట్టు చెరువుల ద్వారా వరంగల్ పార్లమెంటులోని ప్రతి గ్రామాన్ని సస్యశ్యామలం చేసే అవకాశం ఉందన్నారు. దేవాదుల మూడోదశ పనులు, దేవాదుల కాలువలకు మరమ్మతులు చేయించి ప్రతి ఎకరాకు నీళ్ల అం దించే కార్యక్రమం చేపడతానని అన్నారు.

కాజీపేట జంక్షన్ ను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు కృషి చేస్తానని,విభజన చట్టంలో పొందు పరిచిన విధంగా కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషిచేస్తా అన్నారు.వరంగల్ పార్లమెంట్ ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమం అందేలా ప్రత్యేకంగా దృష్టిసారించి, విద్య, వైద్యపరంగా బాలికలు, మహిళలు, గర్భిణిలు, దివ్యాంగులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తానని అన్నారు. 10 ఏళ్ళ గా కడియం ఫౌండేషన్ సంస్థ ద్వారా అనేక సేవలు అందించానని తెలిపారు. ముస్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకే రాజకీయల్లోకి వచ్చానని అన్నారు. దళిత మహిళగా, ఒక వైద్యురాలిగా, సమాజ సేవకురాలిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో మీ ముందు ఎన్నికల బరిలో నిలిచాను.

మా నాన్న 40 ఏళ్ళ నుండి అదే ఎస్సీ సర్టిఫికేట్‌తో ప్రజా ప్రతినిధిగా చలామణి అయ్యారు. ప్రభుత్వాలు, ప్రతిపక్ష పార్టీలు ఎప్పుడు అభ్యంతరం చెప్ప లేదన్నారు. ఎన్నికల్లో పదేపదే మా కులం ప్రస్తావన తీసుకువ చ్చి రాజకీయ లబ్ధిపొందుతున్నారు.కులంపై మేము ఎలాంటి విచారణకైన సిద్ధం మని సవాలు విసిరారు.జాతీయ స్థాయి కమిషనే కాదు, ఏ కమి టి తో విచారణ జరిపిన మేము సిద్ధమే అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షు లు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లార పు సదయ్య, బిఆర్ లెనిన్, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యు లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించండి



నవతెలంగాణ-నర్సంపేట

మతోన్మాద విధానాలను అవలంబిస్తూ ప్రజల్లో చిచ్చుపెడుతున్న బీజేపీని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్య దర్శి హన్మకొండ శ్రీధర్‌కోరారు. గురువారం సీపీఐ (ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 9,10,17,18,23 వార్డుల్లో ఇండియా కూటమిలోని కాంగ్రెస్ మహ బుబాబాద్ పార్లమెంటరీ స్థానం అభ్యర్థి పోరిక బల రాం నాయక్‌ను గెలిపించాలని ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ధర్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చి 10 యేండ్లు పూర్తి యినప్పటికీ అట్టడుగులోని వ్యవసాయ కార్మికులు, దళితులు, ఇతర పేదలు, వివిధరంగాల్లో పని చేస్తున్న కార్మికుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడలేద న్నారు. ప్రభుత్వ నియమాకాలు లేక నిరుద్యోగం రోజంటికీ పెరిగిపోతుందని మరో వైపు విద్య, వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెడుతుందని తెలిపారు.

ప్రభుత్వ రంగాలను ప్రయివేటీకరణ చేసేందుకు పూనుకుంటుందని అందుకే కారుచౌకగా ఆదానీ, అంబానీవంటి బడా పెట్టుబడు దారుల కు అమ్మ డానికి పావులు కదుపుతుందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని, ప్రై వేటీకరణ చేయడాన్ని ప్రజల్లో వచ్చే వ్యతిరేకతను ప క్కదోవ పట్టించేందుకు బీజేపీ మత భావాలను బలవంతంగా చొప్పిస్తుందని విమర్శించారు. అధికారం కోసం బీజేపీ ఎంతటి నీతిమాలిన నీచానికైనా ఒడి గడుతుందని దుయ్యబట్టారు. ఇలాంటి పరిస్థితిల్లో ప్రజలు ఈ ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఇండియా కూటమీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీద బాలకృష్ణ, కందికొండ రాజు, నాయకులు జగన్నాథం కార్తీక్, కలకొట్ల అనిల్, ఎండీ ఫరీనా, ఉదయగిరి నాగమణి, నిమ్మలబో యిన రమేష్, విలియం కేరీ, యాకలక్ష్మీ ఐటిపాముల వెంకన్న, కొండి మల్లయ్య, తోటకూరి రజిత, తాళ్లపెల్లి ప్రవళిక, మద్దెల నాగరాజు, సరిత, రాధిక, ప్రియాంక, మల్లేష్, మహేష్, రజిత,ప్రభు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు వేస్తే భవిష్యత్తు అంధకారం : రేవూరి



నవతెలంగాణ-సంగెం

బీఆర్ఎస్, బిజెపిలకు ఓటు వేస్తే మన భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తు మనమే నాశనం చేసుకున్న వారు అవుతామని, కాబట్టి కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎేస్తే మేలు జరుగుతుందని, వాస్తవాలను తెలుసుకొని ఆలోచించి ఓటు వేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రజలను కోరారు. గురువారం మండలం లోని ఎల్గూర్ రంగంపేట,సంగెం, చింతలపల్లి ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ బూత్ స్థాయి సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ పదేళ్ల పాలనలో టీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రజలను మోసం చేశారని ఆ పార్టీలకు ప్రజలు గత శాసన సభ ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. కార్యకర్తల కష్టంతో ప్రజల ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యే గా గెలిచాననీ పరకాల ప్రజల రుణం తీర్చుకుంటానని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్థంగా పని చేసి నియోజక వర్గ అభివద్ధికి అంకితమై పనిచేస్తానని అన్నారు.కాంగ్రెస్ అంటే సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించే పార్టీ అని, గతంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, భూపంపిణీ, ఉపాధిహామీ, తదితర అనేక ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని చెప్పారు. అందుకే ఇప్పుడు రాహుల్ ప్రధాని కావాలంటే గతంలో మాదిరిగా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కడియం కావ్యను గెలిపించాలని కోరారు. గత పది సంవత్సరాలుగా ఎన్నో ఒడుదొడుకులను ఓర్చుకొని పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఉంటుందని పార్టీకి సేవలు చేసిన కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, రాష్ట్ర నాయకులు గన్నోజు శ్రీనివాసచారి, ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, అధికార ప్రతినిధులు రావుల శ్రీనివాసరెడ్డి, జనగాం రమేష్, ఎంపీటీసీ మల్లయ్య, నాయకులు అంజన్ రావు, ఇండ్ల రవికుమార్, పోతుల ప్రభాకర్, అచ్చ నాగరాజు, తీగల రాజేష్, సంధ్యారాణి, అప్పాల కవిత, మెట్టుపల్లి రమేష్, ఆగపాటి రాజు, ఇండ్ల శ్రీనివాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు కేంద్రంలో మార్పు అవసరం

- ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ వెంకటనారాయణ



నవతెలంగాణ-వరంగల్

గత పది సంవత్సరాలు కేంద్రంలో అధికారం చలా యించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో బీఆర్ఎస్ 90శాతం జనాభా ఉన్న బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా అణిచివేయడం జరిగిందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ చైర్మన్, ప్రముఖ ఆర్థిక సామాజికవేత్త ఆచార్య కూరపాటి వెంకటనారాయణ తీవ్ర ఆవేద న వ్యక్తం చేశారు. గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రత్న హోటల్లో నిర్వహించిన విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని మార్చిన ప్రజలు కేంద్రంలో కూడా మార్పు కావాలని నినాదం తో రెండు పేజీల కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొమ్మిదిన్నరేళ్ల పాటు తెలంగాణను ఏలుకొని, దోచుకుని రాష్ట్రానికి రూ.7లక్షల కోట్ల రూపాయలు అప్పుల చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఇటీవలి శాసన సభ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి ఓడించారన్నారు. కుటుంబ ఆధిపత్య, నియంతృత్వ దోపిడి పాలన కొనసాగించిన ప్రజా వ్యతిరేక పాలకులను లోకసభ ఎన్నికల్లో పాతాళ లోకములో బొందపెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనైతిక ఫోన్‌ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, వేలాది ఎకరాల ప్రభు త్వ భూముల కబ్జాలు చేసి ప్రభుత్వ ధనాన్ని దోచు కుని అనేక దందాలకు పాల్పడ్డ కల్వకుంట్ల కుటుం బాన్ని రాజకీయ సమాధి చేయాల్సిన బాధ్యత తెలంగాణ ఉద్యమకారులపై ఉందని హితవు పలికారు. గత పదేళ్ల నుండి కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలుపరచిన ఆర్థిక సామాజిక విధానాలు తిరోగమన దిశలో ఉన్నాయని ప్రొఫెసర్ కూరపాటి ఎద్దేవా చేశారు. కేంద్రంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్నప్పటికీ అవి నింపకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేసిన ప్రభు త్వం మోడీదని, ఓబిసిలవెనుకబాటుకు కారణం కులగణన అని చెప్పి,లెక్కలు తీయడానికి ఇష్టపడడం లేదని కనీసం జనాభా లెక్కలు కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మేనిఫెస్టో పంచ్ న్యాయ్‌లో జనగణన అంశం ఓబీసీలకు ఊపిరిపోసిందని అందుకోసం కాంగ్రెస్ బల పర్చిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.

ఈ సమావేశంలో పాస్ అధ్య క్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్, సామాజిక ఉద్యమకారుడు సోమ రామమూర్తి, బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర నాయకులు గునిగంటి శ్రీనివాస్ గౌడ్ డాక్టర్, దయాల సుధాకర్, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, కేయూ విద్యార్థి జేఏసీ నాయకులు డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి : ఎంపీపీ



నవతెలంగాణ-ఖానాపురం

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి, గ్రామాలలో మారుమూల అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చి పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలబడిన పార్టీ అభ్యర్థి మాలోతు కవితను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని మంగళవారిపేట, అశోక్ నగర్ గ్రామంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, క్లస్టర్ ఇంచార్జ్ మౌలానా, మంగళవారిపేట మాజీ సర్పంచ్ లావుద్య రమేష్, సొసైటీ డైరెక్టర్ భూషణబోయిన రాజు, నాయకులు పైండ్ల యాదగిరి, జలగం బాబు, మురళి, గొంది నరసయ్య, బొల్లు దూడయ్య, సతీష్, లింగ్యానాయక్, మేకల శ్రీను, మక్క వెంకన్న, రాములు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల్లో వినియోగదారుల ఇబ్బందులు


నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని మీసేవ కేంద్రాల్లో నిర్వాహకుల తీరుతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ గ్రామాల నుండి ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి మండల కేంద్రంలోని రెండు మీసేవ కేంద్రాలకు వస్తే సెంటర్లో గత రెండు రోజులుగా స్టేషనరీ, ఆపరేటర్ లేకపోవడంతో ఇక్కడికి వచ్చిన ప్రజలు తీరని ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా దరఖాస్తు ఫారాలు తప్పులతడకగా నమోదు చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. అంతేకాక వచ్చిన వినియోగదారులతో పరుషంగా మాట్లాడుతూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు మీసేవ కేంద్రాల పై తగిన చర్యలు తీసుకొని ప్రజలకు సేవలు అందించేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నిర్వాహకులపై సత్వరమే చర్యలు తీసుకుంటాం : మంద భారతి, ఆర్ఐ

మండల కేంద్రం లోని రెండు మీసేవ కేంద్రాల్లో విచారణ చేపట్టి బాధ్యులైన నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం.

అగ్ని ప్రమాదంలో రైతు మృతి



నవతెలంగాణ-చెన్నారావుపేట

మొక్కజొన్న కొయ్యలు కాల్చి వేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలో చిక్కుకొని రైతు కాలి బూడిదైన సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది, ఎస్సై గూడ అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పాపయ్యపేట గ్రామానికి చెందిన అల్లం నేని పాపయ్య (72) అనే రైతు గురువారం తన మొక్కజొన్న పంట క్షేత్రంలో సాగుకు సన్నద్ధం చేస్తున్న క్రమంలో చెత్తాచెదారం పోగుచేసి నిప్పుపెట్టడంతో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడి చేనుమొత్తం వ్యాపించాయి, పక్కనే ఉన్న మరో రైతు కు చెందిన ఆయిల్‌ఫామ్ తోటవైపు మంటలు చెలరేగుతుండగా మంటలను ఆర్పేందుకు ఒక్కసారిగా పరుగులు తీయడంతో అక్కడే స్పృహ తప్పి పడిపోవడంతో ప్రమాదవశాత్తు మంటలను అంటుకొని అక్కడికక్కడే మతి చెందడంతో బంధువులు కన్నీరు మున్నీరై విలపించారు.

ఈ ఘటనపై మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మృతుడి కుటుంబానికి పెద్ది పరామర్శ

మండల పరిధిలోని పాపయ్యపేట గ్రామంలోని అల్లంనేని పాపారావు రైతు తన మొక్కజొన్న పొలం వద్ద పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మరణించిన రైతు భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులు ఓదార్చారు. ఆయన వెంట ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, మాజీ ఎంపీపీ జక్క అశోక్ యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, క్లస్టర్ బాధ్యులు బద్దు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | మే 10, 2024 | www.navatelangana.com

విద్యాశాఖ కమిషనర్‌పై చర్య తీసుకోవాలి : టీఎస్ యూటీఎఫ్



నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌ను వెంటనే తొలగించాలని టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లాఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.రవీందర్ రాజు, పెండెం రాజు డిమాండ్ చేశారు. హనుమకొండ టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత సెప్టెంబర్‌లో నిలిచిపోయిన పదోన్నతులు సాఫీగా సాగడానికి ఆటంకంగా ఉన్న టెట్ వివాదాన్ని పరిష్కరించాలని అనేకసార్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు ఉపాధ్యాయ సంఘాలు ప్రాతినిధ్యం చేయగా గత ఫిబ్రవరిలో ఎన్‌సిటిఈకి క్లారిఫికేషన్ కోసం లేఖ రాసి రహస్యంగా ఉంచారని, ప్రధానోపాధ్యాయులకు పాఠశాల స్థాయిలో మార్పులు లేనప్పుడు టెట్ అవసరంలేదని గత ఏప్రిల్ 8న ఎన్‌సిటిఈ క్లారిఫికేషన్ ఇచ్చిన లేఖను బహిర్గతం చేయకుండా ఉపాధ్యాయులందరినీ మానసిక ఆందోళనకు గురి చేశారని, అలాగే అనేక మంది ఉపాధ్యాయులు లక్షలాది రూపాయలు ఫీజులుగా చెల్లించారని దీనికంతటికి కారణమైన కమిషనర్‌ను వెంటనే తొలగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా పాఠశాల విద్యాశాఖలో సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, విద్యాశాఖలో వేలాది కోర్టు కేసులు పడడానికి కమిషనర్ అసమర్థ వైఖరి కారణమన్నారు. తక్షణం ఆయనను ఆ పదవి నుంచి తొలగించాలని అన్నారు.

ఎన్నికలు ముగిసేలోగా మరికొన్ని అంశాలపై ఎన్సీటీఈ నుంచి వివరణ తీసుకొని ఎన్నికలు ముగిసిన తర్వాత బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించి వెంటనే నిర్వహించాలని, గత సెప్టెంబర్ లో బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

పోలింగ్ నిర్వహణకు అన్నిఏర్పాట్లు సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-హనుమకొండ

లోక్‌సభ ఎన్నికలలో భాగంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న హనుమకొండ జిల్లాలో పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ల వద్ద చేస్తున్న ఏర్పాట్లను పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పరకాల, వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గాల ఏఈఆర్వోలు డాక్టర్ కె. నారాయణ, వెంకటేష్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ అధికారులకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలను కల్పించాలని ఏఈఆర్ఓలను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి తాగునీరు, భోజన, రవాణా, తదితర ఏర్పాట్లను చేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముల్కనూర్ సొసైటీకి ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేజ్ రీసెర్చ్ సెంటర్ 200 రకాల మేజ్ హైబ్రిడ్ రకాలను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా విత్తన ఉత్పత్తిలో ఉత్తమ ప్రమాణాలు పాటించి మేలైన విత్తనాలు తయారు చేసే సొసైటీల్లో ముల్కనూర్ సొసైటీని ఎంపిక చేసి ఐఐఎంఆర్ డైరెక్టర్ హెచ్.ఎస్.జాట్ చేతుల మీదుగా సొసైటీ వ్యవసాయ అధికారి స్వామి రావు, ఆదర్శ రైతులు జిమ్మల భీంరెడ్డి చీకట్ల రాజయ్యలకు అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సైంటిస్టులు డాక్టర్ డీకే.యాదవ, డాక్టర్ ఎస్.కె.ప్రధాన్, డాక్టర్ టీఆర్.శర్మ డిడిజీ క్రాప్‌సైన్స్ డాక్టర్ రమేష్‌కుమార్, సొసైటీ సహాయ వ్యవసాయ అధికారి ముప్పు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు : జీఎస్ఆర్

నవతెలంగాణ-శాయంపేట



పార్టీ కార్యక్రమాలలో కష్టపడే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కొప్పుల, గంగిరేణిగూడెం, కాట్రపల్లి, ప్రగతిసింగారం, పత్తిపాక, మాందారిపేట, గట్లకానిపర్తి గ్రామాల్లో గురువారం పార్లమెంట్ ఎన్నికలసన్నాహక సమావేశాలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జిఎస్ఆర్ మాట్లాడుతూ పార్టీలో ఉన్న పాత కార్యకర్తలు, కొత్తగా చేరుతున్న కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేసి ఈనెల 13న జరగనున్న ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలకు తగినగుణపాఠం చెప్పాలని, రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఉద్యోగాల కోసం, పనుల కోసం డబ్బులు తీసుకున్నట్లయితే బాధితులు దరఖాస్తు ఇస్తే కటకటాల వెనక్కి పంపిస్తానని భరోసా ఇచ్చారు.

కాంగ్రెస్‌లో చేరిన పత్తిపాక మాజీ సర్పంచ్ ...

మండలంలోని పత్తిపాకకు చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ఉప సర్పంచ్ తుడుం సరోజన మల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కందగట్ల ప్రకాష్‌తో పాటు వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు 50 మంది ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, చిట్టిరెడ్డి జంగారెడ్డి, ఎండి వలి హైదర్, వెంకటరాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్ సర్క్యూట్‌తో ఎగిసిన మంటలు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని మైలారం గ్రామ శివారులోని అమ్మిరెడ్డి సుధాకర్‌రెడ్డి మొక్కజొన్న పంట క్షేత్రంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదవశాత్తు షాక్ సర్క్యూట్ కు గురై మంటలు వ్యాపించి 10 ఎకరాల్లో ఉన్న మొక్కజొన్న పొరక అంటుకుంది. విషయం తెలుసుకున్న ఎస్సై ప్రమోద్ కుమార్, కానిస్టేబుల్ సాధన్, తోటి రైతులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మండుటెండను సైతం లెక్క చేయకుండా మానవతా దృక్పథంతో పచ్చి పొరకల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొని వచ్చారు. ఈ ఘటనలో రైతులకు ఎలాంటి నష్టం వాటిళ్ల లేదు. మంటలను అదుపులోకి తీసుకొని వచ్చిన ఎస్ఐ ప్రమోద్ కుమార్, కానిస్టేబుల్ సాధన్ కు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ద్విచక్ర వాహనంపై నుండి పడి ఒకరు మృతి, ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని చింతలపల్లి శివారులో జరిగింది. ఎస్సై గోదారి రాజకుమార్ కథనం మేరకు, భూపాల్ పల్లి జిల్లా కేంద్రం చెందిన ఒగ్గు సతీష్ (32) తన బంధువైన దామర గ్రామానికి చెందిన కంప నాగరాజు ఇంటికి వచ్చారు. ఎల్కతుర్తి నుండి దామెరకు వెళుతున్న క్రమంలోచింతలపల్లిలోని కల్వర్టుకు ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. సతీష్ పరిస్థితి విషమించి అక్కడికక్కడే మృతిచెందగా వారిని 108 ద్వారా ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా నాగరాజు పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కడియం కావ్యను గెలిపించాలని సీపీఎం ఇంటింటా ప్రచారం







నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గానికి సీపీఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని గురువారం సీపీఎం కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ న్యూ శాయంపేటలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య ముఖ్యఅతిథిగా ప్రచారంలో మాట్లాడుతూ మోడీ పదేళ్ల పాలనలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని ఎమర్జెన్సీని మించి నియంతృత్వ పోకడలతో రాజ్యాంగ మౌలిక సూత్రాలను, లౌకిక విలువలపై దాడి చేస్తూ రాజ్యాంగంలోని లౌకిక పదాన్ని తొలగించాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తుంగలోతొక్కి మతం పేరుతో రామునిపేరుతో ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారన్నారు. కుల మతాల మధ్య అల్లర్లు సృష్టిస్తూ మరోసారి అధికారంలోకి రావాలని కుట్ర చేస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విభజన హామీలైన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ, సైనిక స్కూల్, టెక్స్టైల్ పార్కు, మామునూరు ఎయిర్‌పోర్ట్‌లను ఏర్పాటు చేయకుండా గాలికి వదిలేసిందని అన్నారు. రైతు చట్టాలను మార్చి నల్ల చట్టాలను తెచ్చి నాలుగు వేల మంది రైతులు ఆత్మహత్యలకు కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి కార్మికులకు కనీస హక్కులు లేకుండా చేసిందని విదేశాల్లోని నల్ల డబ్బును తేవడంలో విఫలమైందని, ప్రతీ కుటుంబానికి రూ.15 లక్షలు బ్యాంక్ ఖాతాలో వేస్తామని హామీని నెరవేర్చలేదన్నారు.

అశాస్త్రీయ విధానాలతో ప్రజల చావులకు కారణమైన బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని, రిజర్వేషన్లు ఎత్తివేస్తామని బహిరంగంగా ప్రకటించడాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు గమనించాలన్నారు. కార్మికులు, రైతులు, మహిళలు, యువజన, విద్యార్థి, అన్ని వర్గాల ప్రజలపై తీవ్ర ప్రభావం చూపిస్తున్న ఆర్ఎస్ఎస్ భావజాల మతోన్మాద బిజెపి పార్టీని ఈనెల 13న జరిగే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లోబీజేపీ ని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, సిపిఎం నాయకులు మదన్‌చారి, విజయ్, అబ్రహం, సంటి, విమల, వెంకన్న, సరూప,పద్మ, అరుణ, శారద, సరిత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఐనవోలులో...

ఐనవోలు : వరంగల్ పార్లమెంటు సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యంను గెలిపించాలని వెంకటాపురం కాంగ్రెస్, సిపిఎం పార్టీలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య ముఖ్య అతిథిగా ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ మోడీ 10ఏళ్ల పాలనలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని, ఎమర్జెన్సీని మించి నియంతృత్వ పోకడలతో రాజ్యాంగ మౌలిక సూత్రాలను లౌకిక విలువల మీద దాడిచేస్తూ రాజ్యాంగంలోని లౌకిక పదాన్ని తొలగించలాని ప్రయత్నం చేస్తుందన్నారు. గతంలో బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తుంగలో తొక్కి మతం పేరుతో రాముని పేరుతో ప్రజల దృష్టిని మళ్లిస్తున్నదని అన్నారు. బీజేపీ గతంలో మండలంలో ప్రజా ప్రతినిధులుగా ఉండి ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించిన వారు ఎలా ఓట్లు అడుగుతున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని లింగయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ డైరెక్టర్ మెటే చిరంజీవి, పిండి విటల్, సిపిఎం గ్రామ కార్యదర్శి నారాయణరెడ్డి, దీకొండ ఉప్పలయ్య, మేకరి రాంబాబు, బొమ్మ కంటి యాకయ్య, అమ్మోసు రవి, జక్కుల నర్సయ్య, బోయిని మహేందర్, బోయిని రవి, వెంకటేష్, లంకల నర్సయ్య, ఐలయ్య, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

సమ్మయ్యనగర్‌లో...

నయీంనగర్ : గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 57వ డివిజన్‌లో సీపీఎం పార్టీ హనుమకొండ వెస్ట్‌కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం పార్టీ బలపరిచిన పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మతోన్మాద నియంత బీజేపీ, దాని మిత్రులు బీఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం రక్షించుకోవాలని దళితులు, గిరిజనులు ,బీసీలు ,మైనార్టీలు, మహిళా హక్కులను కాపాడుకోవాలని నినాదం చేస్తూ ఇంజనీర్స్ కాలనీ సమ్మయ్య నగర్ లో సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని బిజెపి దాని మిత్రులను ఓడించాలని బుక్ లెట్ ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యులు టి.ఉప్పలయ్య, సీపీఎం శాఖా కార్యదర్శులు బొట్ల లత, జీడిమెట్ల అరుణ, బీసీ డబ్ల్యూ హనుమకొండ వెస్ట్ మండల కార్యదర్శి కూస రాజేష్, మాజీ శాఖ కార్యదర్శులు పోరెడ్డి సుజాత, బబ్బురి జయ, ఇటికాల వెంకన్న, నమిండ్ల నరేష్, భూక్య ఉపేందర్, స్వరూప, కేత, అఖిల్, శంకర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

- కేంద్ర ఎన్నికల పరిశీలకులు స్వాగత్ రణ్వీర్ చంద్



నవతెలంగాణ-నయీంనగర్

పోలింగ్ రోజున స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ తెలిపారు.గురువారం హన్మకొండ లోని అంబేద్కర్ భవన్ లో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని 7 అసంబ్లీ సెగ్మెంట్లలో విధులు నిర్వర్తించే మైక్రో అబ్జర్వర్ల కు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ తో కలసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ, ఈ నెల 13న జరగె సాధారణ లోకసభ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, మైక్రో అబ్జర్వర్లు వారి విధులను అంకితభావంతో నిర్వహిస్తునే పోలింగ్ బందం తో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైన మేరకు మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ టీం కు తగు సూచనలు చేయవచ్చునని తెలిపారు. పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకు జరిగిన సంఘటనలు అన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ఓటింగ్ తరువాత ఓటరు తన ఓటు ఎవరికి వేసాననే రహస్యాన్ని బయటపెట్టకుండా చూడాలని, వారికి కేటాయించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో వసతులు ఉండేలా చూడాలని, మైక్రో ఆబ్జర్వర్ లు నిర్దేశించిన 18 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని, అట్టి అంశాల పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్ లకు పి పి టి పట్ల కనీస అవగాహన ఉండాలని, పోస్టల్ బ్యాలెట్ కు సంబందించిన ఫారం ను పూరించి నిర్దిష్ట గడువు లోగా అందజేయడం తో పాటు గుర్తింపు కార్డ్ ప్రతిని జత చేసి అందజేయాలని, ఎన్నికల విదులతో పాటు కౌంటింగ్ సందర్భం లో కూడా మైక్రో అబ్జార్వర్ ల సేవలను వినియోగించుకుంటామని ఈ సందర్భం గా తెలిపారు.

ఈ సందర్బం గా శిక్షకులు మైక్రో ఆబ్జార్వర్ లకు వారు నిర్వర్తించు విధి, విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి బాలకష్ణ, లీడ్ బ్యాంక్ మేనేజర్ హావేలి రాజు, మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం

- ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగిస్తున్న మోడీ
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్
- ఇండియా కూటమి నాయకత్వంలో బీజేపీని గద్దెదించాలి
- సీపీఎం భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు



నవతెలంగాణ-శాయంపేట

దేశప్రధాని మోడీ 10 ఏళ్ల పాలనలో ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ముందుకు తీసుకెళ్లాల్సింది పోయి, వెనకకు తీసుకువస్తున్నారని, దేశంలోని పార్టీల, సంస్థల, ప్రజల మీద దాడులు చేయిస్తూ రాజ్యాంగ హక్కులను కాల రాస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం సిపిఐ, సిపిఎం నాయకులతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, రైల్వే, సింగరేణి, బిఎస్ఎన్ఎల్ సంస్థలను ప్రైవేటీకరణ చేసి ఆదాని, అంబానీ కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని, దీంతో ఆర్థిక రంగం సంక్షోభంలో కూరుకు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి మోడీ సెక్యులరిజాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించరని, ప్రశ్నించే గొంతులపై దాడులు చేయిస్తున్నారని మండపడ్డారు. 150 ఏళ్ల చరిత్ర గలిగిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసిన సంఘటన కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుందని అన్నారు. బిజెపి పార్టీ భూబకాసురుడు ఆరూరి రమేష్‌కు ఎంపీ టికెట్ ఇచ్చి ప్రజలను అపహాస్యం చేస్తుందని మండిపడ్డారు.

ఇండియా కూటమి నాయకత్వంలో బిజెపిని గద్దెదించాలి : సీపీఎం

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి కాంగ్రెస్ మిత్రపక్షంతో కలిసి 26 పార్టీలతో ఇండియా కూటమిగా ఏర్పడిందని, ఇండియా కూటమి నాయకత్వంలో బిజెపిని గద్దె దించాలని సీపీఎం, సీపీఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శులు బందు సాయిలు, కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. నల్లదనాన్ని వెలికి తీస్తామని, జన్‌ధన్ బ్యాంకు ఖాతాలో 15 లక్షలు వేస్తామని, అవినీతిని అంతం చేస్తామని చెప్పి, మతం, దేవునిపేరు మీద రాజకీయాలు చేస్తున్న మతతత్వ పార్టీకి ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణ, ప్రజాస్వామ్య రక్షణ కోసమే ఇండియా కూటమి ఏర్పడిందని, ఈ పార్లమెంట్ ఎన్నికలు రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడానికి, విద్వేషానికి మధ్య జరిగే ఎన్నికలుగా నిలుస్తాయని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కై కలిసి పనిచేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యను గెలిపించి భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ కరపత్రాలను విడుదల చేశారు.

ఈ సమావేశంలో సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి, సీనియర్ నాయకులు చిలకల కొమరయ్య, దొగ్గల తిరుపతి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, ఉస్మాన్, రమాదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు దుబాసి కృష్ణమూర్తి, చిం దం రవి, మారపల్లి రాజు, వలపదాసు రాము తదితరులు పాల్గొన్నారు.

10 జీపీఏ సాధించిన విద్యార్థులకు కలెక్టర్ సన్మానం

నవతెలంగాణ-శాయంపేట



ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో 10 జిపిఎ సాధించిన ముగ్గురు విద్యార్థులను గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆమెచాంబర్ శాలువాతో సన్మానించారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థులు మంద సంజయ్ సాహిత్, మిట్టపల్లి నాగచైతన్య, సూర గుణశేఖర్ 10 జీపీఏ సాధించారు.

విద్యార్థులతోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ మోతే రాజకుమార్‌ను కలెక్టర్ సిక్తా పట్నాయక్ శాలు వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిఓ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో బహిర్గతమైన వర్గ విభేదాలు

గండ్ర వర్గానికి సమాచారం లేకుండానే సిరికొండ వర్గీయుల బైక్ ర్యాలీ

డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపు కోరుతూ వేరువేరుగా ప్రచారాలు

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట మండలంలోని బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అనుచరుల మధ్య వర్గ విభేదాలు బహిర్గతమవుతున్నాయి. ఈనెల 13న జరగనున్న వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం గండ్రవర్గీయులకు ఎలాంటి సమాచారం లేకుండానే ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి వర్గీయులు బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గీ రమేష్, పరకాల ఏఎంసీ మాజీ డైరెక్టర్ నిమ్మల మహేందర్, మాజీ సర్పంచ్ వల్పదాసు చంద్రమౌళి, నాయకులు కొమ్ముల శివ, పొడిశెట్టి గణేష్, అడుప ప్రభాకర్, సారయ్య, రాజమహ్మద్, సుదర్శన్ తో పాటు మరికొంతమంది మండలంలోని మాందారిపేట గ్రామం నుండి శాయంపేట, పత్తిపాక హుస్సేన్ పల్లి, ప్రగతి సింగారం, నేరేడుపల్లి, అప్పయ్య పల్లె, నూర్జహాన్ పల్లి, కాట్రపల్లి, రాజుపల్లి, సాధోనిపల్లి, గంగిరేణి గూడెం, సూర్యనాయక్ తండ, వసంతాపూర్, కొప్పుల, జోగంపల్లి, మైలారం గ్రామాల మీదుగా శాయంపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బైక్ ర్యాలీ నిర్వహించినట్లు మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్ తెలిపారు.

మరోపక్క మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వర్గీయులు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీలో సిరికొండ, గండ్ర వర్గీయులు వేరువేరుగా ప్రచారం నిర్వహిస్తుండడంతో వర్గ విభేదాలు బహిర్గతమవుతున్నాయని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

ఇదిలా ఉండగా మరోపక్క బిఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.

టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నల్ల మహాత్మా



హనుమకొండ చౌరస్తా :

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు సీనియర్ న్యాయవాది నల్ల మహాత్మా టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మహాత్మాఉమ్మడి వరంగల్ జిల్లాల కోర్ట్ లో న్యాయవాదిగా చేస్తూ పార్టీ కి విశిష్ట సేవలందిస్తున్నాడు.తనను పార్టీ పెద్దలు ఎంతో నమ్మకంతో వైస్ చైర్మన్‌గా నియమించినందుకు లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ కు, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు, ఎమ్మెల్యే లకు ముఖ్య నాయకులకు జిల్లా లీగల్ సెల్ న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ

వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేద్రం ఏర్పాటు

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలో వేసవికాలం కావడంతో ఎండ తాపానికి ప్రజల దాహార్తిని తీర్చడానికి బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జి క్యూటివ్ మెంబర్స్ ఆముదల భూపాల్‌రెడ్డి, నూకల నర్సిరెడ్డి, నూకల రమేష్‌రెడ్డి తెలిపారు. చలివేంద్రాన్ని ప్రారంభించి చల్లటి నీరు, మజ్జిగ, నిమ్మరసం అందజేశారు. అనంతరం ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని వేసవికాలం తగ్గేంతవరకు నిర్విరామంగా ప్రతిరోజూ పరిశుభ్రమైన చల్లటి నీటిని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మెంబర్ గణేష్ పాల్గొన్నారు.

పోరాటాల సారథి సీపీఐ(ఎం)ను గెలిపించుకుందాం

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలం లింగంపల్లి పడమటి కేశవాపూర్ మన్సాన్‌పల్లి, సాల్వాపూర్ పుల్ల గూడెం గ్రామాలలో గురువారం భువనగిరి పార్లమెంట్ సిపిఎం పార్టీ అభ్యర్థి ఎం.డి జహంగీర్‌కు సుత్తి కొడవలి చుక్క గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ విస్తత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు రాములు వెంకటమ్మ మాట్లాడారు. సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో రైతులు కార్మికులు వ్యవసాయ కూలీల సమస్యలపై ఇండ్లు, ఇళ్ల స్థలాలు భూ సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించడం జరిగిందని, అనేకమందికి ఇళ్ల స్థలాలు ఇప్పిచ్చిన చరిత్ర ఆ పార్టీకి ఉందన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండికింది బాలనారాయణ, బలరాం, రాజమ్మ, జయమ్మ, రాములు పాల్గొన్నారు.









జనగామ పట్టణంలో భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ రోడ్డు షో...

దృశ్యమాలిక









ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

పోస్టల్ బ్యాలెట్‌ఉపయోగించుకున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షులు మాడిశెట్టి కష్ణమూర్తి గురువారం ఆయన జనగామ ఆర్డీవో కార్యాలయంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నీతి నిజాయితీగా తమ ఓటు హక్కును వినియోగించుకోగలరని సూచించారు.



సుధీర్‌కుమార్‌ను మెజార్టీతో గెలిపించాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-కొడకండ్ల

టీఆర్ఎస్ పార్టీ బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలోని రేగులతండా, నర్సింగాపురం గ్రామాల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రజలలో ప్రజాదారణ కోల్పోయిందని రాష్ట్రం అభివద్ధి చెందాలంటే కెసిఆర్ తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీకి సరైన గుణపాఠం చెప్పాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సత్యమ్మ మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ మాజీ సర్పంచ్ సైదులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ప్రముఖ ఫోటోగ్రాఫర్ రాపోలు మురళి గుండెపోటు గురై మరణించగా గురువారం ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు హరగోపాల్ ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మతం పేరిట మంటలు... కులాల పేరిట కుట్రలు

మతోన్మాద బీజేపీని తరిమికొట్టాలి

సీపీఐ(ఎం)ఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్

భువనగిరి సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్

నవతెలంగాణ-జనగామ



మతం పేరిట మంటలు కులాల పేరిట కుట్రలు చేస్తున్న మతోన్మాద బీజేపీని తరిమి కొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జనగామ పట్టణంలో రోడ్డు షో కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ రోడ్ గురుద్వార్, అంబేద్కర్ నగర్, చేమన్ ఏరియా, ధర్మకంచ, పెద్దనాన్న, జెడ్పీ హైస్కూల్, సీ ఆర్‌రెడ్డి తోట, క్రిస్టియన్ ఏరియా, బాలాజీ నగర్, కురుమవాడ, పాత ఆంధ్ర బ్యాంక్ ఏరియా, గిర్నిగడ్డ తదితర ప్రాంతాల గుండా రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌కు ప్రజలు నీరాజనం పలికారు. డప్పుచప్పుళ్ల, కోలాటం పాటలతో పూల మాలలు వేసి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రజలకు కరచాలనం చేస్తూ తాను మీ వెంట ఉంటానని హామీ ఇస్తూ, తనను ఆదరించి గెలిపించాలని కోరుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉం టుందన్నారు. అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి కషి చేసిన పార్టీ కమ్యూ నిస్టు పార్టీ అన్నారు. ఇలాంటి పార్టీకి పార్లమెంటులో ప్రాతినిధ్యం ఎంతైనా అవసరం అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం చేసిందన్నారు. కాజీపేటకు రావాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రధాని మోడీ గుజరాత్‌కు తరలించుకు పోయారన్నారు. అలాగే హైదరాబాద్‌కు రావాల్సిన ఉక్కు ఖనిజ ఉత్పత్తి ఫ్యాక్టరీ కర్ణాటకకు తీసుకువెళ్లారన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్ల మెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి,ఆ స్థానంలో మనుధర్మాన్ని తిసుకోచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశపెట్టేందుకు బీజేపీ కుట్రలు చేస్తున్నదని అన్నారు. తద్వారా బీజేపీ ‘కుల, మత, ప్రాంత విద్వేషాలు సష్టిస్తుందన్నారు.

ఆర్ఎస్ఎస్ ఆలోచనలకు అడ్డుగా ఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చడమే బీజేపీ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఇప్పటికే సిఏఏ, పౌరసత్వరద్దు, జ్యోతిష్యశాస్త్ర అమలు, విద్యా కాషాయికరణ, ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను బెది రించడం, లొంగదీసుకోవడం, మేధావులను జైల్లల్లో పెట్టడం లాంటివి బలవంతంగా అమలు చేస్తున్నద‘న్నారు. గత ఎన్నికల ముందు రైతులను రెట్టింపు ధనవంతులను చేస్తామని చెప్పి, నల్ల డబ్బును బయటికి తీసి దేశ ప్రజల ఖాతాల్లో ప్రతిఒక్కరికి రూ.15లక్షలు జమ చేస్తామని చెప్పి బీజేపీ మోసగించిందన్నారు. ఎలెక్ట్రోల్ బాండ్స్ రూపంలో రూ.1600 కోట్ల అవినీతి జరిగితే రూ.800 కోట్లు బీజేపీకి చేరాయన్నారు. ఎలెక్ట్రోల్ బాండ్స్ చట్ట విరుద్ధమైనవంటూ సీపీఐ(ఎం) పోరాడిందని, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం వల్ల అవినీతి బయటికి వచ్చిందన్నారు. నాడు వ్యాపారస్తులు వేరు, రాజకీయ నాయకులు వేరుగా ఉండేవారని అన్నారు. నేడు వ్యాపారస్థులే రాజకీయ నాయ కులుగా మారారన్నారు. నేటి ఎన్నికల్లో వేల కోట్ల రూపాయలు ఉన్న అధిపతులు పోటీ చేస్తున్నారని వారు ఇంకా ఎక్కువ సంపాదించడానికి ప్రయ త్నాలు చేస్తారన్నారు. అందుకే నిరంతరం నిజాయితీగా, నికరంగా, అవినీతికి తావులేకుండా ప్రజాసమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఎండీ జహంగీర్ పోటీ చేస్తున్నారని, జనగామ నియోజకవర్గం ప్రజలు ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడే అభ్యర్థిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, నాయకులు ప్రసాద్, బొట్ల శ్రీనివాస్, ఈర్రి అహల్య, రాపర్తి రాజు, బొట్ల శేఖర్, చుంచు విజేందర్ , జోగు ప్రకాష్, లింగం, తదితరులు పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపునకు ప్రచారం

నవతెలంగాణ-తరిగొప్పుల

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండలంలోని అక్కరాజుపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అధికారాన్ని కొన సాగిస్తున్న బిజెపిని సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని, పదేళ్ల అధికారంలో ఉండి దేశాన్ని బీజేపి సర్వనాశనం చేసిందని, రాజ్యాంగ వ్యవస్థల్ని నీరుగార్చి పౌరహక్కు లను కాలరాసిందని, మనువాద, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని ప్రజలలో చొప్పిస్తూ ప్రజల మధ్యన విభేదాలు సష్టించిందన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జొన్నగొని.నర్సిములు గౌడ్,ఉప అధ్యక్షుడు మంచినీళ్ల సురేష్,మాజీ సర్పంచ్ లు వీరేందర్, రామరాజు,సీనియర్ నాయకులు పలుచని రమేష్,గాలి ఐలయ్య గొరంతల వీరన్న,గొలుసులు రాజు,బుస్స కిష్టయ్య, యాదగిరి, బైరీ నరేష్, జొన్నగొని. శ్రీనివాస్ అంకం రాజు,అనూప్, సంపత్, పరమేశ్వర్, రమేష్, గాలయ్య,యూత్ అధ్యక్షుడు చిరంజీవి పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలం కొన్నే గ్రామంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఉపాధిహామీ కూలీలతో మాట్లాడిన నాగపురి కిరణ్ కుమార్ చామల కిరణ్ కుమార్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్రమంలో మండల మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆగయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్ది నర్సయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సోషల్ మీడియా గణేష్, తదితరులు పాల్గొన్నారు. గోపాలనగర్ గ్రామంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు మద్దతుగా ఇంటిటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చాలా సంతోష్ రెడ్డి నాయకులు ఆరుగొండ పరుచురాములు జంగిటివిద్యనాథ్, నిమ్మ సంజీవరెడ్డి పెద్దోళ్ల బాలిరెడ్డి, ఎర్రల నరసింహ యాదవ్, నిమ్మ రాజిరెడ్డి,సుండు రవి, కాగిత శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, కాగిత గణేష్ తదితరులు పాల్గొన్నారు.



టెట్ పై కమిషనర్ నిర్లక్ష్యవైఖరి

ఉపాధ్యాయ పదోన్నతులు కల్పించాలని డిమాండ్

టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల విద్యాశాఖ కమీషనర్ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే కమీషనర్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు,రాష్ట్ర స్టడీ సర్కిల్ సభ్యుడు మంగు జయప్రకాశ్ డిమాండ్ చేశారు. డివిజన్ కేంద్రంలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమా వేశం మండల అధ్యక్షుడు గజ్జెల్లి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ, ఏప్రిల్ 8న ఎన్సీటిఈ పంపిన వివరణ లేఖను వెల్లడించకుండా, ఉపాధ్యాయులు టెట్ కు దరఖాస్తు చేసుకునే విధంగా చేసిన పాఠశాల విద్యా కమీషనర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు ఎన్సీటిఈ నిబంధనలు పాటించాలని, గత సెప్టెంబర్ 29 న హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల కారణంగ అన్ని క్యాడర్ల పదోన్నతులు నిలిపివేశారని, ఏ క్యాడర్ పదోన్నతులకు టెట్ అవసరమో ఎన్సీటిఈ నుండి వివరణ తీసుకోవాలని, ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థన మేరకు, ఫిబ్రవరి 14న విద్యాశాఖ కమీషనర్ ఎన్సీటిఈకి వివరణ కోరుతూ లేఖ వ్రాశారని, సమగ్రంగా వ్రాయలేదని, సందేహాలున్న అన్ని అంశాలను పేర్కొనకపోగా, ఉపాధ్యాయులు తీవ్ర గందరగోళంలో ఉన్నారని అన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు చిక్కుడు శ్రీనివాస్, తోట వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నీలకంఠం, జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్, పిట్టల మహేందర్, వంగ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లాలోని కేజీబీవీలలోని కాలేజీలలో బీపీసీ, ఎంపీసీ, సీఈసీ, ఎం పీ హెచ్ డబ్ల్యూ కోర్సులో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి రాము గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ పూర్తిస్థాయిలో ఫ్యాకల్టీని కలిగి అమ్మాయిల సమగ్ర అభివద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఒకేషనల్ విద్యా, కంప్యూటర్ విద్యలో ప్రజల మన్నన పొందుతున్నట్లు పేర్కొన్నారు. ఆయా కోర్సుల్లో 40 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, కేజీబీవీ పాఠశాలలో ఆరో తరగతిలో మాత్రమే ప్రవేశాలు ఉన్నట్లు ఆయన చెప్పారు.

నేడు కావ్య గెలుపునకు సీపీఐ(ఎం), సీపీఐ ఉమ్మడి సభ

నవతెలంగాణ-తొర్రూరు



కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కడియం కావ్య గెలుపును కాంక్షిస్తూ సీపీఐ(ఎం), సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 10న జరిగే సభను జయప్రదం చేయాలని ఆయా పార్టీల నాయకులు తమర విశ్వేశ్వరరావు, బొల్లం అశోక్‌లు పిలుపునిచ్చారు. గురు వారం తొర్రూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాల యంలో ఆ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన నాయకులు మాట్లాడారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి, సిపిఐ, సిపిఎం పార్టీల జిల్లా నాయకత్వం హాజరవుతారని తెలిపారు. సమావేశంలో నాయకులు ఓమా బిక్షపతి, డోనక దర్గయ్య, బందు మహేందర్, శ్రీను, సాంబయ్య, ఉమ్మగాని యాకయ్య, సోమిరెడ్డి, మంగళపల్లి మల్లయ్య,గణపురం లక్ష్మణ్ , ప్రభాకర్, వీరన్న, శ్యాంసుందర్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని వెంకట్రాంపురం, బాలాజీపేట గ్రామ పంచాయతీల పరిధిలోని దొమ్మరిదాని చెరువు, వరదయ్య కుంటలలో పని చేస్తున్న ఉపాధి కూలీల పని ప్రదేశాలలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ల మురళీకృష్ణ కుండ గుర్తును గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడారు.

గార్ల : పీడిత ప్రజల విముక్తి కోసం న్యూ డెమోక్రసీ ఎంపి అభ్యర్థి మోకాళ్ల మురళీకృష్ణను గెలిపించాలని అ పార్టీ మండల కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. మానుకోట ఎంపిగా పోటీ చేస్తున్న ఎన్‌డి అభ్యర్థి మోకాళ్ల మురళీ కృష్ణను గెలిపించాలని గురువారం మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.



నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు

4900లీటర్ల బెలంపానకం ధ్వంసం

46లీటర్ల గుడుంబా స్వాధీనం

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్రావు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గురువారం ఐదుతండాల్లో దాడులు నిర్వహించినట్లు వరంగల్ ప్రొహబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్రావు తెలిపారు. ఈ దాడుల్లో పది కేసులు రిజిస్టర్ చేసామని, ఐదుగురిని అరెస్టు చేసి, మరో ఐదుగురిని తొర్రూరు ఎమ్మార్వో ఎదుట బైండోవర్ చేసామని, 4900 లీటర్ల బెల్లం పాకం ధ్వంసం చేసి, 46 లీటర్ల గుడుంబా ను, 7.15 లీటర్ల బీర్లను, ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. గుడుంబాకు సంబంధించిన వస్తువులు అమ్మిన, తయారు చేసిన, విక్రయించిన కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో ఏ ఈ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, సిఐ నాగేశ్వరరావు, ఏ ఈ ఎస్ ప్రవీణ్, మహబూబాబాద్ డిటిఎఫ్ సిఐ నీరజ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



రాజ్యాంగ రక్షణే బీఎస్పీ లక్ష్యం

బీఎస్పీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి కోనేటి సుజాత

నవతెలంగాణ-నెల్లికుదురు

రాజ్యాంగం రక్షణే బీఎస్పీ లక్ష్యమని సాధ్యం అని మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కోనేటి సుజాత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మునిగలవీడు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల నాగరాజు అధ్యర్యంలో ఉపాధి కూలీలతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు ద్వారా అధికారంలోకి వచ్చిన నాయకులు ఇప్పుడు పేద ప్రజలను, రైతులను, నిరుద్యోగులను పట్టుచుకోకుండా, స్వంత ఆస్తులు పెంచుకోవడం కోసమే చూస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ అన్ని పార్టీలు కూడా రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలోనే ఉన్నాయ్ కాబట్టి రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి రాజ్యాంగాన్ని కాపాడాకుందాం అని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,పార్లమెంట్ ఇంచార్జ్ దార్ల శివరాజ్, జిల్లా అధ్యక్షులు ఇసంపెల్లి ఉపేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, ఇసి మెంబెర్ తొప్పెట్ల చాణిక్య, వనగాండ్ల సాగర్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

పాలకుర్తి కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దవంగర గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆమె కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా ఇప్పటికే ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేసిందని, త్వరలో రైతులకు రుణమాఫీ, మహిళలకు ప్రతీ నెల రూ.2500 నగదు అందిస్తామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందన్నారు. మతోన్మాద బీజేపీ తో దేశానికి ప్రమాదకరమని, రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓట్లు వేసి కడియం కావ్య ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోనగిరి లింగమూర్తి, ఎండీ ఇబ్రహీం, చెరుకు యాకయ్య, జలగం సోమయ్య, చిలుక సోమయ్య, అనపురం చంద్రమౌళి, చిలుక బిక్షం ఉన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్, మండల ఇంచార్జి విజయ్ పాల్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా సంయుక్త కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, సంకెపల్లి రవీందర్ రెడ్డి, శ్రీరాం జగదీష్, సలిదండి సుధాకర్, అనపురం యాకయ్య, చెరుకు అభిరామ్, చిలుక రఘు, రామచంద్రు, మల్లయ్య, యాకయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన 'కొనతం శైలజ'

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహిళా సాధికారతకు కాంగ్రెస్ సర్కారు ప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ పేర్కొన్నారు. గురువారం ఇనుగుర్తి టౌన్ అధ్యక్షుడు గంజి రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షురాలు కొనతం శైలజ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వారితో సుమారు 25మంది మహిళలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే మురళి నాయక్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీష్ , మహిళా అధ్యక్షురాలు ఒర్రె కవిత, టౌన్ ఉపాధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న, కార్యదర్శి వల్లముల మురళి, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, గుజ్జునూరి బాబురావు, మలిశెట్టి శ్యామ్, కొట్ట మహేందర్, గంజి శ్రీనివాస్‌రెడ్డి, చేట్టబోయినయాకన్నా, బండి వెంకన్న, మామిడి జనార్ధన్, ప్రభాకర్, సూర్య నాయక్, సలీం,సుధీర్, ఖాన్, పాష, చందర్, రామ్, చరణ్ పాల్గొన్నారు.

బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి కోరుతూ గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేస ముద్రం మండలంలోని ధన్నసరి, కేసముద్రంలోఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో ముచ్చటించారు. గ్రామంలోని పోడు భూముల సమస్యలను పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట సంజీవరెడ్డి, అంబటి మహేందర్‌రెడ్డి, మేకల వీరన్న , బండారి వెంకన్న , దస్రు నాయక్,, తరాల వీరేష్, చిలువేరు సమ్మయ్య గౌడ్, సామల నర్సయ్య,బట్టు శ్రీనివాస్, విజేందర్ రెడ్డి,గందసిరి శ్రావణ్,యాకూబ్ అలీ, విభాగాల నాయకులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని బిజెపిని ఓడించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం డోర్నాకల్ మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బ వెంకటరెడ్డి, వ్యకాస జిల్లా నాయకులు ఉప్పనపల్లి శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా నాయకులు బొమ్మన అశోక్‌కుమార్, మండల కార్యదర్శి దాసరి మల్లేశం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కాల సమీర్‌చంద్‌జైన్, తారచంద్, రైతు సంఘం నాయకులు జేవీఆర్ మారు కొండయ్య, కేవీపీఎస్ నాయకులు నాయకులు పెంటిక వెంకట్రాములు, గుగులోత్ సీత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను మరిచిన బిజెపి అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితలను ఓడించాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథిరెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 22, 27 వార్డులలో సిపిఐ శ్రేణులు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, శ్రావణ్, మేక వీరన్న, మహమూద్, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, మేక వెంకటేష్, హర్షవర్ధన్, దుర్గాప్రసాద్, శ్యాంప్రసాద్, వికాస్, యాక్యానాయక్, రమేష్ హనుమ, వెంకటమ్మ పాల్గొన్నారు.

బయ్యారం : మండలంలోని బాలాజీపేట గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉపాధి హామీ కూలీలతో ముచ్చటిస్తూ పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి అభివద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల ముసలయ్య, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కోఆర్డినేటర్ (లీగల్ సెల్) గుగులోత్ కిషన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం : ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్ అంగడి సెంటర్, తాళ్లపూసపెల్లి, కాట్రపల్లి, ఇనుగుర్తి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు మారుతినేని పాపారావు, మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్, జల్లె జయరాజు అల్లుగొండ సావిత్ర ఉప్పలయ్య ఎల్లయ్య పాల్గొన్నారు.

చిన్న గూడూరు : మండల కేంద్రంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బత్తెం రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, సీనియర్ నాయకులు రంగారెడ్డి, మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి సుధాగని నాగేష్‌లు పాల్గొన్నారు.

మరిపెడ : ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో నడిచే బిజెపి పార్టీని గద్దె దించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు. గురువారం మరిపెడ పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల కార్యదర్శి దుండి వీరన్న కమిటీ సభ్యులు బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, అల్లి శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, కొయ్యడ రామయ్య కొండ ఉప్పలయ్య, జినక జామ్మూర్తి, మధుసూదన్ ,కొయ్యడ రామయ్య, తాడూరి వీరింకులు ,పాల్వాయి దుర్గయ్య, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని దేశంలో రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలంటే ఎంపీ ఎన్నికల్లో తప్పకుండా మానుకోట నుంచి బలరాంనాయక్‌ను గెలిపించాలని కాంగ్రెస్ మరిపెడ మండల నాయకుడు పాశం నరేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని తానంచెర్ల రెవెన్యూ పరిధిలోని డి ఎస్ ఆర్ జెండాల్ తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకుడు ఎస్. శ్రీకాంత్ రెడ్డి, తానంచెర్ల ఎంపీటీసీ గుగులొత్ రమేష్, తేజవత్ నెహ్రూ, దసింగ్, సోమన్న, రాంబాబు, రాచకొండ అంజి, దేవేందర్, అనిల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నబోయిన శ్రీనివాస్ ఆ పార్టీ గ్రామ నాయకులు పిట్టల మురళి పెరుమాండ్ల శంకర్ ఓటర్లను కోరారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులు విధిస్తున్న కూలీల వద్దకు వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బొల్లు లింగమూర్తి ప్రభాకర్, సుధీర్ సుధాకర్ శ్రీకాంత్, ఉప్పన్న యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

గార్ల : పదేండ్ల బిజెపి పాలనలో ఎన్నడూ గిరిజనుల సమస్యలను పట్టించుకోని మతోన్మాద బిజెపి పార్టీని పార్లమెంట్ ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరి నాయక్ పిలుపునిచ్చారు.ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను గెలిపించాలని మండల కేంద్రంలో గురువారం మాలోత్ శాంతికుమార్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో గిరిజన సంఘం నాయకులు గూగుల్ లోతు రమేష్, భూక్య కళ్యాణ్, ధరావత్ బాలు, గుగులోతు శ్రీను, ఫుల్ సింగ్‌నాయక్ పాల్గొన్నారు.

ఈ నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాగం రమేష్ కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించాలని కోరుతూ సిపిఐ అధ్వర్యంలో మండలంలోని మద్దివంచ గ్రామంలో గురువారం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు డి.జనార్ధన్, బిక్షమయ్య పిచ్చయ్య భీమ్లా, సక్రు, పుల్లయ్య తదితరులు ఉన్నారు. మండలంలోని మర్రి గూడెం, బుద్దారం పంచాయతీలలోని బుద్దారంతండా, కంసాలి తండా,వెంకటాపురం, సరిహద్దుతండాలలో కాంగ్రెస్, సీపీఐ(ఎం) అధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ మాట్లాడారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ భూక్య కమిలి, కాంగ్రెస్, సీపీఐ(ఎం) నాయకులు రావూజీ, భద్రు, బి.అశోక్, బి.మల్లిబాబు,బి.రాంసింగ్,సిపిఎం నాయకులు ఇస్లావత్ రావూజీ ఉన్నారు.

ప్రశ్నించే గొంతులను పార్లమెంట్‌కు పంపించాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-తొర్రూరు

ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం తొర్రూరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించిన అనంతరం విస్తతస్థాయి సమావేశాలు నిర్వహించి పార్టీ కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని ఆయన తెలిపారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ప్రశ్నించే గొంతులను పార్లమెంట్‌కు పంపిద్దామని, ప్రజల్లో మోసపూరిత హామీలపై అవగాహనా పెంచి పార్టీ గెలుపు దిశగా పని చేయాలని, కార్యకర్తలు ఎవరు ఏధైర్య పడవద్దన్నారు. నమ్మక ద్రోహానికి మారుపేరు కడియం శ్రీహరి అని, ఆరూరి రమేష్, కడియం శ్రీహరి అని బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి ఇతర పార్టీలో చేరారని తీవ్రంగా విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో వారికి ప్రజలు తమ ఓటు హక్కుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కొనుగోటి సోమేశ్వరరావు, కర్ల సోమయ్య, పసుమర్తి సీతారాములు, చాకిలేల మణిరాజ్, ప్రదీప్ రెడ్డి, ఆశాలు, జంప, బండ్ విజయ, రాములు తదితరులు పాల్గొన్నారు.



తొర్రూరు రూరల్ : మండలంలోని చీకటియపాలెం అమ్మాపురం తదితర గ్రామాల్లో టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌కు ఓటు వేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య ఎంపీటీసీ డొనుక ఉప్పలయ్య, ముధం వీరారెడ్డి, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఇద్దరు బైకు దొంగల అరెస్టు

నవతెలంగాణ-తొర్రూరు

గత కొన్ని నెలలుగా తొర్రూరు, ఇతర మండలాలలో, జిల్లాలలో ఖరీదైన బైక్‌లను వారి జల్సాల కోసం దొంగతనాలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో తొర్రూర్‌కు చెందిన పస్తాం స్వామి, వెలికట్ట గ్రామానికి చెందిన వెల్తురు విక్రమ్‌లను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు ఆయన తెలిపారు. వీరు నుండి పలు వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

హామీల అమలులో కాంగ్రెస్ నిర్లక్ష్యం

రాజస్థాన్ సీఎం భజన్‌లాల్‌శర్మ

నవతెలంగాణ-తొర్రూరు



మాయమాటలు చెప్పి రాష్ట్రంలో అధి కారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ అన్నారు. గురు వారం వరంగల్ పార్ల మెంటు బిజెపి ఎన్నికల ప్రచారంలో భాగంగా తొర్రూరు కేంద్రంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్‌ను ఆశీర్వదించి మోడీకి కానుకగా పంపించాలని కోరారు. దేశ ప్రజలందరూ కూడా నరేంద్ర మోడీ నాయకత్వంను కొరుకుంటున్నారని, మూడో సారి కూడా ప్రధాని మోడీ అవుతారని జోష్యం చెప్పారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అహంకారంతో పనిచేస్తుందని, ప్రజలు తప్పక బుద్ధి చెప్తారని, కాంగ్రెస్ పార్టీ అవినీతితో కూరుకుపోయిన పార్టీ అని, అక్రమార్కులకు అండగా ఉండే పార్టీ అని తెలిపారు.అనంతరం బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ మాట్లాడుతూ 5 నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగు చెందారని, మార్పు అని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ 420హామీలు ఇస్తే నిలబెట్టుకున్న హామీ ఒక్కటి లేదని ఎద్దేవా చేశారు. తొర్రూరు పెద్ద చెరువును మినీ ట్యాంక్‌గా మారుస్తానని, కొడకండ్లలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్లమెంట్ ప్రబారి మురళిధర్‌గౌడ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మరావు, పాలకుర్తి నియోజకవర్గ బిజెపి ఇంచార్జీ లేగ రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీమన్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకపోతే నిలదీయండి

ప్రచార సభలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-మరిపెడ

గత అసెంబ్లీ ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని మీకోసం ధర్నాలు, పోరాటాలు చేస్తానని అవసరమైతే కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తానని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వ్యాఖ్యానించారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాలుగు నెలలకే రూ.25వేల కోట్ల అప్పులు చేసి రాష్ట్రంపై భారం మోపిందని, అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ పార్టీపై రైతులు, మహిళలు వ్యతిరేకత కనబరుస్తున్నారని, మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వారికి మొండి చేయి చూపారని, ఆరుగ్యారంటీలు 100రోజుల్లో పూర్తి చేస్తానన్న హామీలను తుంగలో తుక్కారన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ కవిత తరపున గురువారం ఆయన మరిపెడ మండలంలోని బాల్ని ధర్మారం, లచ్చ తండ, ఎడ్జెర్ల, గుర్రపు తండా, తండ ధర్మారం, జర్పుల తండ, బీచు రాజు పల్లి, భూక్య తండా, ఉల్లె పల్లి, లునవాత్ తాండ, వీరారం, దంటకుంట తండా, గాలి వారి గూడెం, అబ్బాయి పాలెం, దారావత్ తండా, బోడ అమతండా, ఎల్లారిగూడెం, బోడతండ,తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆయన అధికార కాంగ్రెస్ పార్టీని, వారు ఇచ్చిన హామీల వైఫల్యంపై తూర్పార పట్టారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో ఇచ్చిన గ్యారంటీల కార్డులను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ప్రజలు కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయారని, రైతులకు వంద శాతం న్యాయం చేసింది కేసీఆరే అన్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ గుడిపుడి నవీన్ రావు, ఎంపీపీ గుగులోత్ అరుణ, జడ్పీటీసీ తేజావత్ శారదా, జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, మండల ఉపాధ్యక్షులు నా రెడ్డి సుదర్శన్ రెడ్డి, మహిళా నాయకురాలు కవితా రెడ్డి, మండల నాయకులు అజ్మీరరెడ్డి, గంధసిరి కృష్ణ, దిగజర్ల శ్రీనివాస్, దారా ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, బిక్కు నాయక్, గడ్డం శ్రీనివాస్, బానోతు రమేష్ నాయక్, లక్ష్మి లఘుపతి, నానిక నాయక్, శంకర్ నాయక్, నాతి కృష్ణ, సేవియా నాయక్, ఎంపీటీసీ జ్యోతి రామ్మూర్తి నాయక్, బాలాజీ, ప్రభాకర్ యాదవ్, వీరమల్లు, హరి నాయక్, కాలు నాయక్, ఎంపీటీసీ జంకి నారాయణ, మునేష్, నరసయ్య, బుక్య వెంకన్న, రామయ్య, రంగారెడ్డి, ఇద్దయ్య, జిన్న బిక్షం, రమేష్, శక్రు నాయక్, పాల్గొన్నారు.



ఇనుగుర్తి : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ తోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పేర్కొన్నారు. మండలంలోని లాలుతాండ గ్రామంలో గురువారం ఆయన ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడారు. తెలంగాణ హక్కుల సాధన కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని చెప్పారు. కారు గుర్తుకు ఓటేసి మహబూబాబాద్ ఎంపీగా మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, కార్యదర్శి గండు నాగన్నమాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, పింగిలి శ్రీను, మల్లయ్య గౌడ్, రామన్న, నరేందర్, బాలు, శ్రీకాంత్, వీర్లు, శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : బీఆర్ఎస్ పార్టీ మహబూబాద్ పార్లమెంటు అభ్యర్థి మాలోతు కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్‌రావు, జిల్లా నాయకుడు బాలాజీ నాయక్ నల్లని నవీన్‌రావు కోరారు. మండలంలోని వస్త్రం తండా, భగ్న తండా, ఎర్రబెల్లి గూడెం, సౌలతండా, కాస్యాతండా, హేమ్ల తండా, బంజారా, గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గుగులోతు మాన్సింగ్, బానోతు చంద్రు, లచ్చునాయక్, నరేష్ నాయక్, అనిల్‌నాయక్, భద్రునాయక్, దేవేందర్‌రావు, బత్తిని అనిల్‌గౌడ్, భీముడు భోజ్యానాయక్ పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని అమీనాపూరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి , ఉపాధి హామీ పనులు చేస్తున్న వారిని కోరారు. సందర్భంగా మాజీ సర్పంచ్ రాజమణి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో అభివద్ధి శూన్యమన్నారు. ఇచ్చిన హామీలు మాటలకే తప్ప చేతల్లో లేవన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు తరాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల : ఈ నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో మానుకోట ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోతు కవితను గెలిపించాలని అ పార్టీ మండల నాయకులు పులిచింతల వీరారెడ్డి, మాజీ సర్పంచ్ బానోత్ శ్రీను లు పిలుపునిచ్చారు.టిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ మండలంలోని పినిరెడ్డిగూడెం,ముత్తితండా గ్రామాలలో టిఆర్ ఎస్ అధ్వర్యంలో గురువారం ఉపాధి హామీ పనుల వద్ద విస్తత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ నూనావత్ జ్యోతి నరసింహ నాయక్, గ్రామ అధ్యక్షులు బీరవెల్లి లక్ష్మారెడ్డి,నాయకులు కొండల్ రావు,బిచ్చ,శ్రీను, శివాజీ,వస్త్రం తదితరులు ఉన్నారు.

ఎన్‌సీడీగా నాగరాణి బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

జిల్లా నేషనల్ కమ్యూనికేషన్ డీసీసెస్(ఎన్‌సిడి గా ప్రాథమిక వైద్యాధికారిని నాగరాణి గురువారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఏఎన్ఎంలు, ఆశాలు డాక్టర్ నాగరాణినిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ... అంటు వ్యాధులు ప్రబలకుండా జిల్లాలోని ప్రజలకు సత్వర సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖాన డాక్టర్ యాస్మిని, సూపర్వైజర్ సునిత, హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి, ల్యాబ్ టెక్నీషియన్ సంపూర్ణ, స్టాఫ్ నర్సులు సరిత, కల్పన, ఏఎన్ఎం లు భారతి, సునిత, శ్రీలత, రజిత, షాభిధ, స్వరూప, ఆశాలు విజయ, భారతి, అరుణ, సునిత, సుమలత, మమత, రాజేశ్వరి, కల్పన, స్వప్న పాల్గొన్నారు.

బీరన్న కళ్యాణ మహెూత్సవ కమిటీకి రూ.10,016 అందజేత : బాదం ప్రవీణ్



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజులుగా వీరన్న కళ్యాణ మహెూత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. కాగా, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ గురువారం బీరన్న దేవాలయం వద్దకు చేరుకొని వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవులతో పాటు బాదం ప్రవీణ్ బీరన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరన్న దేవాలయం విశిష్టతతో పాటు బీరన్న ఉత్సవాల ప్రత్యేకత గురించి యాదవ సంఘం వారు వివరించారు. అనంతరం బీరన్న కళ్యాణ మహెూత్సవ ఉత్సవ కమిటీకి రూ.10,016 బాదం ప్రవీణ్ అందజేశారు. యాదవులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. అదేవిధంగా బీరన్న దేవాలయ నిర్మాణానికి అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చారు.

అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

సెక్టార్ అధికారులు పీఓలు, ఏపీఓలు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ విధులు నిర్వహించే సెక్టార్ అధికారులు, సిబ్బందితో సమావేశమై ఆయన మాట్లాడారు. మే 12న ఎన్నికల విధులలో ఉన్న పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు ఇతర సిబ్బంది ఉదయం 6గంటల వరకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. నియోజక వర్గం వ్యాప్తంగా 317 పోలింగ్ కేంద్రాలలో 1268 మంది ఉద్యోగులలో పాటు అదనంగా 20 శాతం మంది సిబ్బందిని నియమించామని తెలిపారు. హెల్ప్ డెస్క్ ద్వారా డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ల వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. సెక్టార్ల సమాచారం కొరకు ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని హెల్ప్ డెస్క్, అటెండెన్స్ కౌంటర్ల దగ్గర కంప్యూటర్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది ఏదేని ఆరోగ్య మస్యలు వచ్చిన నేపథ్యంలో ఫోన్ ద్వారా సంప్రదించాలని అన్నారు. 317 పోలింగ్ కేంద్రాలకు గాను 395 పోలింగ్ సిబ్బంది బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అంబేద్కర్ క్రీడా మైదానంలో 30 సెక్టార్లకు గాను 30 కౌంటర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం లో పోలింగ్ రోజు వినియోగించాల్సిన సామాగ్రికి సంబంధించిన బ్యాగ్‌ను అందిస్తారని, అందులో 120 రకాల వస్తువులు ఉంటాయని అన్నారు. పిఓలకు మాత్రమే ఈవీఎం మెషిన్లను అప్పగించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి కేటాయించిన మూడు బ్యాలెట్ యూనిట్లు, బీయూ, వీవీ ప్యాట్‌ను అందజేస్తారని అన్నారు. ఎన్నికల విధులకు అదనంగా 200 మంది సిబ్బందిని కేటాయించామన్నారు. 1100 మంది ఓటర్ల కంటె ఎక్కువగా ఉండే పోలింగ్ కేంద్రాలకు రిజర్వు లో ఉన్న వ్యక్తులను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎన్నికల సిబ్బందిని తరలించడానికి 90 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి వాహనానికి జి పిఆర్ ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ అనంతరం ఈవీఎంలను పటిష్ట బందోబస్తు నడుమ రిసెప్షన్ కేంద్రానికి తరలించాలని ఆదేశించారు. మే 11న సాయంత్రం 4గంటలకు అంబేద్కర్ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ల వద్ద డెమో ఏర్పాటు చేస్తామన్నారు. మెటీరియల్ పంపిణీ, రిసిప్షన్ కేంద్రాల సెక్టార్ అధికారులు, సిబ్బంది హాజరు కావాలన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, ఆర్డిఓ మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు.

పటిష్ట ఏర్పాట్లు చేయాలి

పోలింగ్ సామాగ్రి పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్‌తో కలిసి పరిశీలించారు. 13 వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గంలో మొత్తం 317 పోలింగ్ ఇక్కడి నుండి మెటీరియల్ సరఫరా చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. 13 వ తేదీన స్టేడియంలో టెంట్స్, కూలర్స్ ఏర్పాటుతో పాటు సిబ్బంది కౌంటర్లు గుర్తించడానికి వీలుగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పంపిణీ కేంద్రంలో ఓటర్లకు సకల సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా గ్రౌండ్ దగ్గరలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదా గిరిజన బాలికల ఆశ్రమ పాం శాలలను అందుబాటులో ఉంచాలని అన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో గ్రౌండ్‌లో విద్యుత్ అంతరాయం రాకుం డా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ శ్రీనివాస్, మునిసిపల్, రెవిన్యూ సింగరేణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కును వినియోగించుకోవాలి

పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉందని, ఓటు హక్కు ప్రాధాన్యతను దష్టిలో ఉంచుకుని పోస్టల్ బాలెట్ పొందిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. గురువారం 56 మంది పోస్టల్ బాలెట్ వినియోగించుకున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కొనసాగుతున్న 108 భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. నియోజకవర్గంలో 2245 మందికి పోస్టల్ బాలేట్ జారీ చేశామని గురువారం వరకు 1949 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. శుక్రవారం ఒక్క రోజే అవకాశం ఉందని తప్పని సరిగా ఓటు వేయాలని అన్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా ఎస్పీ

13న పార్లమెంటు ఎన్నికలను పకడ్బందీగా నిర్వ హించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. జిల్లా లోని పోలీస్ అధికారులు సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్లో వారిగా, క్రిటికల్, ఎల్డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతాల పోలింగ్ స్టేషన్‌లో తీసుకుంటున్న భద్రత చర్యల గురించి గురువారం



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎస్‌హెచ్‌ఓలు క్రిటికల్, మావో ప్రభావిత పోలింగ్ స్టేషన్‌లను ప్రత్యేకంగా సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించాలన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పోలింగ్ డే కు ముందు రోజు 48 గంటలపాటు తమ తమ ఏరియాలలో గల వైన్ షాప్స్ మూసేయాలని అన్నారు. ఇంటింటి ప్రచారాలు, క్యాంపెనింగ్ వెహికల్స్ తిరగకుండా చూసుకోవాలని అన్నారు. ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్స్, ఫ్లెక్సీలు, బ్యానర్లు, లేకుండా చూసుకోవాలన్నారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సమయంలో అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల బందోబస్తు కోసం వచ్చిన సిబ్బందికి అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో గల పోలింగ్ కేంద్రాలకు స్పెషల్ పార్టీ మరియు గ్రేహౌండ్స్ దళాల ద్వారా ఏరియా డామినేషన్ నిర్వహించాలని తెలియజేశారు. ఆయా రూట్‌లలో ఉన్న మొబైల్ పార్టీలు ఒకే చోట ఉండకుండా తమ రూట్‌లలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలను అబ్జర్వ్ చేస్తు పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కువ మంది గుమికూడకుండా చూసుకోవాలని అన్నారు. ఎండాకాలంను దృష్టిలో ఉంచుకొని ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి.

నవతెలంగాణ - ములుగు

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం అని జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ఐటిడిఎ పీఓ చిత్రా మిశ్రా, అదనపు రిటర్నింగ్ అధికారిని, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజతో కలసి సెక్టార్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం వద్ద అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించవల్సిన విషయాలపై అవగాహన కల్పించారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని డిఆర్‌సి కేంద్రాలలో సమస్యలు లేకుండా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సాఫీగా జరిగేలా చూసుకోవాలని సూచించారు. శిక్షణ సామగ్రి, పోలింగ్ కు ముందు, తర్వాత, డిస్ట్రిబ్యూటర్, రిసెప్షన్ సెంటర్లలో చేయాల్సిన, చేయకూడని, చెక్ లిస్ట్, హ్యాండ్ బుక్‌లు పంపిణీ చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్, పోలింగ్ స్టేషన్ నంబర్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సి బ్బందికి వసతుల కల్పన చేయాలన్నారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకోసారి ఓటర్ల నమోదు శాతం నివేదిక పంపించాలన్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్రా మిశ్రా మాట్లాడుతూ... పోల్ మెటీరియల్ ను ప్రిసైడింగ్ అధికారికి మాత్రమే స్వాధీనం చేయాలని తెలిపారు. పోలింగ్ బూత్‌లకు పంపడానికి అవసరమైన బస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ఈవీఎం, పోలింగ్ మెటీరియల్ వాహనాలు ఎస్కార్ట్ తో బయలుదేరాలని స్పష్టం చేశారు. పోలింగ్ కు ఒకరోజు ముందు పోలింగ్ అధికారులు సిబ్బంది పోలి కేంద్రాలకు చేరుకునేలా చూడాలని అన్నారు. ఆర్డీఓ సత్యాపల్ రెడ్డి, జిల్లా రవాణాశాఖ అధికారి ఎండీ సిరాజ్ ఉర్ రహమాన్, తహసీల్దార్లు విజయ్ భాస్కర్, రవీందర్, ఎంపీడీఓలు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.



పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి నేడే చివరి రోజు

పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉందని, ఓటు హక్కు ప్రాధాన్యతను దష్టిలో ఉంచుకుని పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం 79 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో కొనసాగుతున్న 109 ములుగు నియోజకవర్గ పరిదిలో ఎన్నికల విధులు కేటా యించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. నియోజకవర్గంలో 2364 మందికి పోస్టల్ బాలెట్ జారీ చేశామని గురువారం వరకు 1910 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. శుక్రవారం ఒక్క రోజే అవకాశం ఉందని తప్పని సరిగా ఓటు వేయాలని అన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కు వినియోగానికి సమయం ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.



క్యూఆర్ కోడ్‌తో ఓపీ రిజిస్ట్రేషన్ : తిరుపతి

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ ఆస్పత్రిలో ఓపి రిజిస్ట్రేషన్ సేవల కోసం వరుసలో నిలబడే అవసరం లేకుండా క్యూఆర్ కోడ్ స్కాన్ విధానం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీడి తిరుపతి అన్నారు. గురువారం ప్రభుత్వ ఆస్పత్రిలో క్యూఆర్ కోడ్‌తో ఓపీ సేవల రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. క్యూఆర్ కోడ్ విధానంతో సమయం ఆదా అవుతుందని తెలిపారు. చరవాణిలో అభా యాప్‌ను ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సమాచారాన్ని నమోదు చేసి షేర్ చేయాలన్నారు. ఇది రిజిస్ట్రేషన్ కౌంటర్ కు చేరగానే టోకెన్ నెంబర్ వస్తుందని, దాని ప్రకారం రిజిస్ట్రేషన్ కౌంటర్లో ఓపి స్లిప్పు సులభంగా పొందొచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ సిస్టర్ ఎల్‌ఎస్డి విజయకుమారి, జూనియర్ అసిస్టెంట్ రమేష్ ఎఫ్ఎంఎస్ సపోర్ట్ ఇంజినీర్ ఈహెచ్ఎంఐఎస్ పల్లకొండ శ్రీకాంత్, స్టాఫ్ నర్సులు స్రవంతి, ఉదయశ్రీ, అనిత, సూపర్వైజర్ పోతుగంటి కళ్యాణ్ ల్యాబ్ టెక్నీషియన్ మహేందర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ జూలూరి సాయి శ్రీనాద, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సుధీర్‌కుమార్‌ను ఆదరించాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-గణపురం

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్‌ను ఆదరించి గెలిపించాలని గురువారం చెల్పూర్ గ్రామంలో ప్రచారం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశాల మేరకు చెల్పూర్ ఊర చెరువులో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీల కష్టసుఖాలు తెలుసుకోని మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ ఎంపీటీసీ-2 చెన్నూరి రమాదేవిమధూకర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, మాజీ ఎంపీటీసీ దాసరి రవీందర్, మాజీ ఉపసర్పంచ్ రాజీయా, గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లూరి (చిన్న)శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, మండల యూత్ అధ్యక్షులు పవన్, సొసైటీ డైరెక్టర్ రామదాసు. బీఆర్ఎస్ నాయకులు రవీందర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



కొప్పుల ఈశ్వర్‌ను ఆదరించాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రజా సేవలో సఫలీకృతుడైన కొప్పుల ఈశ్వర్‌ను ఆదిరించి గెలిపించాలని బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు ఉపాధి హామీ కూలీలకు పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులతో కలిసి గురువారం ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం నిర్వహించారు. సింగరేణి భూగర్భ గని కార్మికుడిగా, కార్మిక నాయకుడిగా, ఈ ప్రాంత అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషిచేసిన కొప్పుల ఈశ్వర్‌ను ఆదరించాలన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో మోసగిస్తున్న కాంగ్రెస్‌కు, రాష్ట్రంకు నిధులు ఇవ్వక మొండిచేయి చూపించిన బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, మండల మహిళా అధ్యక్షులు ఒడేటి స్వప్నమహిళా నాయకులు అన్నమనేని అరుణ, టౌన్ ప్రసిడెంట్ కూరతోట రాకేష్,కాళేశ్వరం మాజీ దేవస్థానం చైర్మెన్ పోత వెంకటస్వామి, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, చకినారపు చందు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే అంబటిపల్లి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పట్టి వెంకటస్వామి ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పెద్దపెల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచార చేపట్టారు. ఎంపీటీసీ జయశ్రీ, నాయకులు పాల్గొన్నారు

11వ వేజ్ బోర్డ్ పెన్షన్స్, ఏరియర్స్ చెల్లించాలి

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం



నవతెలంగాణ -కోల్ బెల్ట్

సింగరేణి సంస్థలో పనిచేసి 11వ వెజ్ బోర్డు లో రిటైర్ అయిన కార్మికులకు పెరిగిన కొత్త పెన్షన్స్, ఎరియర్స్ వెంటనే చెల్లించాలని భూపాలపల్లి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గుండేటి సమ్మయ్య యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ సింగరేణి సంస్థలో అనేక సంవత్సరాలు పనిచేసి పదకొండవ వేజ్ బోర్డులో రిటైర్ అయిన కార్మికులకు పెన్షన్ రివైజ్ చేస్తామని సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయడంతో రిటైర్ అయిన కార్మికులు సుదూర ప్రాంతాలలో నివాసం ఉంటున్నప్పటికీ అనేక వ్యయ ప్రయా సలకు ఓర్చి భార్యలతో సహా వారు పనిచేసి దిగిపోయిన డిపార్ట్మెంట్లలో, మైన్సులలో అప్లికేషన్స్ పెట్టుకోవడం జరిగిందన్నారు. అప్లికేషన్ పెట్టి మూడు నెలలు అయిపోయినప్పటికీ ఇంతవరకు పెన్షన్ రివైజ్ చేయలేదు, యాజమాన్యం దాన్ని పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జాప్యం చేయకుండా పెరిగిన కొత్త బేసిక్ ప్రకారంగా సింగరేణి కార్మికులకు పెన్షన్ రివైజ్ చేయాలని, దాని తాలూకు పెన్షన్ ఏరియర్స్ కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గిట్ల రాజిరెడ్డి, కార్యదర్శి కొండపాక సాంబయ్య, జాయిం ట్ సెక్రెటరీ ఆసాదపు రంగయ్య, ఉపాధ్యక్షులు మాడుగుల సమ్మిరెడ్డి, కొమురయ్యగౌడ్, రామస్వామి, సముద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం : మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆరు నూరైనా.. నూరు ఆరైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఎంపీడీఓ కార్యాలయం నుంచి సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి కార్నర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీని గెలిపించాలని కోరారు. చదువుకున్న యువతకు ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ ప్రభుత్వం పదేళ్లుగా మోసం చేసిందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అప్పులపాలు చేసిందని ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ ప్రభుత్వం, బీఆర్ఎస్ నాయకులు జేబులు నింపుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షల ఆరోగ్య బీమా,రూ.500 లకే సబ్సిడీ వంట గ్యాస్, 200 యూనిట్ల గృహజ్యోతి అమలు చేసినట్లు తెలిపారు. ఎన్నికోడ్ నేపథ్యంలో జూన్ తరువాత అర్హులైన పేదలకు రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు,రూ.2లక్షల రైతు రుణమాఫీ అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లో మండలంలో కొండంపేట, రుద్రారం గ్రామాల్లో చెరువుల మరమ్మతులు ,కోట్ల సిసి రోడ్లు,తాడిచెర్లలో రూ.40 లక్షలతో మోటు ఓర్రెపై కల్వర్టు మంజూరు, తదితర అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. త్వరలోనే తాడిచెర్ల నుంచి కిషన్ రావుపల్లి మీదుగా భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు ఆడవీ మార్గంలో రోడ్డు నిర్మాణం, తాడిచెర్లలో సెంట్రల్ లైటింగ్, యువతకు ఉపాది కల్పించేలా చర్యలు



చేపడతామని అన్నారు. డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లు, భూముల సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఎంపీపీ మల్హర్ రావు, కాంగ్రెస్ ఎస్సిసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు జంపయ్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, చెంద్రయ్య సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, మాజీ ఎంపీపీ ఇస్నపు రవి, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. చంద్రగిరి అశోక్, యాద గట్టయ్య, చిగురు సదానందం, చెంద్రమొగిలి, సోషల్ మీడియా ఇన్‌చార్జి నస్పూరి నాగరాజు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అ'పూర్వ' ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ విద్యను ప్రోత్సహిద్దామని, హాజరు శాతాన్ని పెంచుదామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం ఆధ్వర్యంలో గురువారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అన్ని రకాల మౌళిక సదుపాయాలతో కూడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని తెలిపారు. అంతకుముందు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికొకరు పంచుకోవడం జరిగింది. తమ వంతు బాధ్యతగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రోత్సాహించడంలో కృషి చేస్తామన్నారు. అనంతరం డిగ్రీ



కళాశాల కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం మల్లేశంను సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ కె. రజనీలత, దోస్త్ కోఆర్డినేటర్ వెంకన్న, అధ్యాపకులు డాక్టర్ ఉదయం శ్రీ, శంకర్, తేజోలత, శ్రీను, మౌలాల, రమేష్, లక్ష్మి, షరీఫ్, రాంచందర్, మహేందర్, పూర్వ విద్యార్థులు అచ్చునూరి కిషన్, పోరిక విజయరాం నాయక్, రాజేష్, నరేష్, కిరణ్, రమేష్, శరత్, మురళి, వేణు, మహేందర్, నరసింహ, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని ఊరట్టం గ్రామ పంచాయతీ పరిధి జంపంగవాయి (కొత్తూరు) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గజ్జల సంతోష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని గురువారం ఊరట్టం గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. గ్రామ కమిటీ అధ్యక్షులు కోటే నరసింహులు, దేవులపల్లి రాజయ్య, రాంబాబు కడారి శేఖర్, నడిగోటి సురేందర్, జంపన్న, సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజశేఖర్, నరసయ్య, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

సి-సెక్షన్ ఆపరేషన్లు తగ్గించాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రైవేటు ఆసుపత్రుల్లో సి సెక్షన్ ఆపరేషన్లు తగ్గించాలని, సాధారణ కాన్పులు జరిపించాలని ప్రతినెల సి సెక్షన్ ఆడిట్ రిపోర్ట్స్ అందచేయాలని డీఎంహెచ్ఓ మధుసూదన్ తెలిపారు. గురువారం జిల్లా వైద్యాది కారి కార్యాలయంలో అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల యజమాన్యం, డాటా ఎంట్రీ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఎంటిపి, గర్భసంచి తొలగించిన వారి వివరాలు ప్రతి నెల ఆఫీసులో ఇవ్వాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని,



నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా ఎలాంటి ఆసుపత్రులు గాని క్లినిక్స్ కానీ నిర్వహించొద్దని అన్నారు. అలాంటి వారికి రూ.10వేల నుండి రూ.2లక్షల వరకు జరిమానా విధిస్తారని అన్నారు. ప్రతి హాస్పిటల్ ఫైర్, పొల్యూషన్, బయో మెడికల్ వేస్టేజ్ సర్టిఫికెట్లు కలిగి ఉండాలని అన్నారు. హాస్పిటల్ చార్జెస్ లిస్ట్, కన్సల్టెన్సీ డాక్టర్స్ లిస్ట్ ప్రదర్శించాలని, సర్టిఫికెట్ రెన్యూవల్ కోసం 3 నెలల ముందే దరఖాస్తు చేయించాలని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పోర్టల్ లో విధిగా అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు నమోదు చేయించుకోవాలన్నారు. ప్రతి నెల ప్రసవాలు, గర్భిణీల, ఇతర వ్యాధిగ్రస్తుల వివరాలు నమోదు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పిఓ ఎంసీ హెచ్ డాక్టర్ శ్రీదేవి, పిఓ డాక్టర్ ఉమాదేవి, మాస్ మీడియా అధికారి కే శ్రీదేవి, డి డి ఎం మధు, ప్రభాకర్, ప్రైవేట్ ఆసుపత్రుల యజమాన్యం, డేటా ఎంట్రీ ఆపరేటర్ల తదితరులు పాల్గొనారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం మే 10, 2024 www.navatelangana.com

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

నవతెలంగాణ-ఇనుగుర్తి

వ్యవసాయ భూమిలోని వ్యర్థ పదార్థాలకు మంట పెట్టగా ప్రమాదవశాత్తు తమ గడ్డివాము దగ్ధమైన ఘటన ఇనుగుర్తి మండలం తారా సింగ్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని బాబూజీ తండాలో గురువారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. తమ వ్యవసాయ భూమిలోని వ్యర్థ పదార్థాలను నిప్పుతో కాల్చుతుండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న తమ గడ్డివాముకు నిప్పు రవ్వలు ఎగిరి పడి మంటలు చెలరేగడంతో తండావాసులు గమనించి అగ్ని ప్రమాదవ కేంద్రానికి చరవాణి ద్వారా సంప్రదించగా వారు ఆలస్యంగా రావడంతో గడ్డివాము అంతా దగ్ధమై పోయింది.



బాబూజీ కి వ్యవసాయ తో పాటు పశువులు కూడా ఉండడంతో రూ.30వేలు పెట్టి కొన్న గడ్డి కాలిపోయిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర

విజేతలకు బహుమతులు ప్రధానం

నవతెలంగాణ -తాడ్వాయి

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ఆరోగ్యానికి దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర అన్నారు. 15 రోజుల ముందు ప్రారంభమైన తాడ్వాయి ట్రెండ్ యూత్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ కప్ టు ఎంపీ ఎల్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడలో 60 జట్లు తలపడ్డాయి. బుధవారం నాడు నిర్వహించిన ఫైనల్స్ గెలుపొందిన జట్లకు ఆయన బహుమతులు అందజేశారు. బ్లూ వారియర్స్ ఏటూర్ నాగారం వారు గెలుపు పొందిన మొదటి బహుమతి కి 30 వేల బహుమతి, ద్వితీయ బహుమతి 15000 ఫ్రెండ్స్ యూత్ తాడ్వాయి ఫీల్డ్, తతీయ బహుమతి 7000 ఫోర్త్ బహుమతి 5000 షీల్డ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. దాతలు పైడాకుల అశోక్, కుంజ సూర్యం, కార్తిక్ రెడ్డి, కుడుముల బక్కయ్య, ట్రెండ్ యూత్ అధ్యక్షులు మోకాళ్ళ బాలాజీ, మోకాలు వెంకటేష్, శ్రీను అజయ్ తరుణ్ రమాకాంత్ ప్రదీప్ మహేష్ సాయిరాం నూకల స్వామి తాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భౌతిక శాస్త్రంలో శ్రీనివాస్ కు డాక్టరేట్..

నవతెలంగాణ -మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని బొత్తల తండా వాసి పేద కుటుంబానికి చెందిన బోడ శ్రీనివాస్, కాకతీయ విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. భౌతిక శాస్త్ర విభాగం లో స్కేల్డ్ క్వాంటం మెకానికల్ అప్రోచింగ్ డిఎఫ్టి ఫర్ స్పెక్ట్రోస్కోపిక్ స్టడీ ఆన్ వైబ్రేషనల్ అనాలసిస్ అండ్ మాల్క్యులర్ క్యారెక్టరిస్టిక్స్ ఆఫ్ సం మిథైల్పిరిమిడిన్స్ హాలోజనేటెడ్ మిథైల్ అండ్ మెథాక్సీ బెంజోయిక్ ఆసిడ్ అనే అంశం మీద ప్రొఫెసర్ బి.వెంకట్రాం రెడ్డి పర్యవేక్షణలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా బోడ శ్రీనివాస్ కు తాండవాసులు, పెద్దలు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

ఎన్నికల నిర్వహణ మానిటరీ కత్తి వెంకటస్వామి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కాంగ్రెస్ పార్టీలో ఎక్కడా నాయకత్వ లోపం లేదని, పోటీ మాత్రమే ఉందని లోటు లేదని, తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిపించుకుని తీరుతామని, అంతిమ విజయం కాంగ్రెస్ పార్టీదేనని ఏఐసీసీ, ఓబీసీ విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి, మూడు నియోజకవర్గాల లోక్ సభ ఎన్నికల నిర్వహణ మానిటరీ కమిటీ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి అన్నారు. నియోజకవర్గ కేంద్రం గురువారం ఆ పార్టీ కార్యాలయంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నియోజకవర్గం ఇంచార్జి సింగపురం ఇందిరా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ బీజేపి కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి చేతులెత్తేసిందని అన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ రెడ్డి, కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, కోళ్ల రవి, గడ్డమీది సురేష్, మాజీ జడ్పీటిసి గుర్రం యాదగిరి, జిల్లా నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, చేపూరి వినోద్, బొందయ్య, లింగాజీ, దిలీప్ రెడ్డి, అనిల్ గౌడ్, నీల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక బీజేపీకి గుణపాఠం చెప్పాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

కడియం కావ్యను గెలిపించాలి : సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి, మైనారిటీలను బజారులో పడేస్తామని అంటున్నారని, మోడీకి ముస్లీం, క్రైస్తవులు, దళితులన్నా, మహిళలన్నా, కమ్యునిస్టులంటే అస్సలే గిట్టదని లక్షల కోట్లకున్న అదానీ, అంబానీలంటే బిజెపికి ప్రేమని, కులాల మధ్య చిచ్చుపెట్టి, మత విద్వేషాలను రెచ్చగొట్టి, రాజకీయ పబ్బం గడుపుకుందామని చూస్తున్నదే తప్ప, పదేండ్ల బీజేపి పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని, దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తున్న ఆ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరతో కలిసి మాట్లాడారు. ఇప్పగూడెం, సముద్రాల, రంగరాయి గూడెం, బోయిని గూడెం, కోమటి గూడెం, అక్కపల్లి గూడెం, విశ్వనాథ పూర్, తానేధార్ పల్లి, చంద్రు తండా, మాన్ సింగ్ తండాలకు ఇంకా సాగునీరు అందడం లేదని, 6మాసాల సమయమిస్తే ప్రతీ ఎకరాకు గోదావరి తెచ్చే బాధ్యత నాదే అన్నారు.కాంగ్రెస్, సీపీఎం సునామీలో కల్వకుంట్ల కుటుంబం, బీఆర్ఎస్ పార్టీ కొట్టుకు పోయిందని అన్నారు. బీఆర్ఎస్, కల్వకుంట్ల కుటుంబంపై రోజుకో అవినీతి ఆరోపణ, మరోవైపు కాలేశ్వరం లక్ష కోట్ల అవినీతి, మేడిగడ్డ కూలిపోయిందని, కేసీఆర్ బాధ్యత వహించాలని, హైదరాబాద్ చుట్టూతా భూములను కెసిఆర్ కుటుంబం ఆక్రమించుకుందని, అధికారం అడ్డుపెట్టుకొని ఆగం చేశారని విమర్శించారు. ఇచ్చిన మాట, నియోజకవర్గ అభివద్ధి కోసమే పార్టీలోకి వచ్చానని అందరూ మన్నించి స్వాగతం పలకాలని కోరారు.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చి పదేండ్లు గడుస్తున్న తెలంగాణకు ఒరగబెట్టిందేమీ లేదని, ఇంట్లో ఉన్న భార్యను సైతం పట్టించుకోని మోడీ, దేశ మహిళలకు ఎలా న్యాయం చేస్తాడో ఆలోచించాలన్నారు. బీజెపికి తెలంగాణ అంటే కోపమని, విభజన చట్టంలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, జంక్షన్ ను డివిజన్ చేయాలని, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, ఒక్క ప్రాజెక్టు, విశ్వవిద్యాలయం, మెడికల్ కాలేజీ, ఐఏఎం వంటి ఏ ఒక్క పరిశ్రమ కూడా తెలంగాణకి ఇవ్వని బిజెపికి ఓటు ఎందుకెయ్యాలో ప్రజలు ప్రశ్నించాలన్నారు. 400 సీట్లిస్తే రాజ్యాంగం మారుస్తామని,అంబేద్కర్ విగ్రహాలను కూలగొడతామని, రిజర్వేషన్ లేకుండా చేస్తామని, ఇలాంటి బీజేపీకి ఓటు వేసి మన బ్రతుకులను ఆగం చేసుకుందామా ప్రజలు ఆలోచించాలన్నారు. టిపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర మాట్లాడుతూ గ్రూపు రాజకీయాలతో ఏం లాభం ఉండదని, పాత కొత్త అనే తేడా లేకుండా అందరూ కలిసి ఎంపీ అభ్యర్థి డా కడియం కావ్య గెలుపు కోసం పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షులు జోలుకుంట్లా శిరీష్ రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కొడేపాక యాకయ్యా గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి, రాజు, మంద రాజు, పల్లె రవి, ఎల్లాగౌడ్, ఎలిషన్, తదితరులు పాల్గొన్నారు.

కడియం కావ్య గెలుపు లక్ష్యమని ఎంపిటిసి గన్ను నర్సింహులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో 113 బూత్ కమిటీలో నాయకులతో కలిసి వరంగల్ పార్లమెంటు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపును కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి డా కడియం కావ్య అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని నియోజక వర్గాన్ని అభివద్ధి చేసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో గట్టు కోటేశ్వర్, రేండ్ల సమ్మయ్య, నీల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కడియం కావ్య గెలుపనకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలిపాక సతీష్, గట్టు రమేష్, పెసరు సారయ్య, పొన్న శ్రీనివాస్, జీడి రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ చేయి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో అరుణ్ లాల్, గట్టు శరత్, ఎండీ ఖలీమ్, శివ, సురేందర్, కుమార్, కరుణాకర్, రమేష్ పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి బలపర్చిన కడియం కావ్యం అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం), సీపీఐ మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య, జువారి రమేష్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎండి యాకు పాషా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మండల కార్యదర్శి జువారి రమేష్ మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి, జరుగుతున్నటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్షపార్టీలు బలపరిచిన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గారి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి, కుల్లా మోహన్ రావు, ఎంపీటీసీలఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, జ్యోతి యాకయ్య, శ్రీనివాస్ కూరపటి.చంద్రమౌళి, కటా సుధాకర్, సత్తయ్య, మంద బుచ్చయ్య, అన్నెపు అజయ్, జాఫర్ ,శేఖర్, శంకర్, ముసలైయ్య తదితరులు పాల్గొన్నారు.

మోదీని విమర్శించే నైతిక హక్కు కడియంకు లేదు

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్

నవతెలంగాణ-లింగాలఘనపురం



దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి కళ్లెం గ్రామంలో జరిపిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడిన మాటలు ఆయన అవివేకానికి నిదర్శనం అని భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదర్పల్లి సతీష్ అన్నారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరల మోదీ వస్తే అంబేద్కర్ విగ్రహాలు కూల్చి వేస్తాడు అని కడియం శ్రీహరి అనడం చాలా హాస్యాస్పదం అని,పుటకొక్క పార్టీ మారే నువ్వు బీజేపీ పై మాట్లాడడం సబబు కాదన్నారు. కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు నర్సింగ ఉపేందర్ మండల బిజెపి కార్యదర్శి కళ్ళే గణేష్, మండల ఉపాధ్యక్షులు తాటిపాముల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించండి



నవతెలంగాణ-నర్సంపేట

మహబూబాబాద్ పార్లమెంటరీ స్థానం కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను గెలిపించాలని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ కోరారు. గురువారం పట్టణంలోని 5,6,7,810, 11, 18,19 వార్డుల్లో బలరాంనాయక్ గెలుపుకై కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా రామానంద్ మాట్లాడుతూ మతోన్మాద బీజేపీని ఇంటికి సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీల రిజర్వేషన్‌లను రద్దు చేసేందుకు బీజేపీ పూనుకుంటుందని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని కాపాడాలంటే కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమిని గెలిపించి రాహుల్ ప్రధాని చేయడం ద్వారానే సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు బత్తిని రాజేందర్, యుజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు కాట రఘు, పంబీ వంశీకృష్ణ, జూలపెల్లి రాజేశ్వరావు, మోటం రవి కుమార్, నాడే నాగేశ్వరావు, చింతల క్రాంతి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 22వ వార్డులో కాంగ్రెస్ నాయకులు వేముల సాంబయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీజేపీ తిరిగి అధికారంలోకి తీసుకొస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడనుందని ఆందోళన వ్యక్తం చేశారు. దళిత, గిరిజ, బీసీ కులాలు బీజేపీని ఓడించి బుద్ధి చేపాల్పలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేముల సారంగం, నాంపెల్లి వెంకటేశ్వర్లు, దండెం రతన్ కుమార్, కటారి ఉత్తమ్ కుమార్, తాళ్లపెల్లి శ్రీనివాస్ కోయ శ్రీనివాస్, తొగరు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అక్షయ తృతీయ తనిష్క్ జువెల్లర్స్ ప్రత్యేక ఆఫర్లు

పాత బంగారం మార్పిడి సౌకర్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

టాటా వారి ఉత్పాదన అయిన తనిష్క్ జెవెల్లర్స్ స్టోర్ హనుమకొండ నందు అక్షయ తతీయ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లతో పాటు పాత బంగారం మార్పిడి పై 100 % విలువను పొందే సౌకర్యం ఉందని ఈ ఆఫర్ మరియు సౌకర్యం మే 12 వ తేదీ వరకు మాత్రమే కలదని తనిష్క్ వరంగల్ ఫ్రాంచైసీ మానేజ్మెంట్ తెలియ చేసింది.అక్షయ తతీయ నాడు బంగారు ,వజ్రాభరణాలు కొనుగోలు చేయటం శుభ దాయకం అనియు కస్టమర్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ట్రై సిటీలుగా పేరొందిన వరంగల్ హనుమకొండ కాజీపేట్ లోనే అతి పెద్ద బంగారు వజ్రాభరణాల స్టోర్ అనియు అత్యాధునిక సౌకర్యాలతో విశాలమైన మల్టీ స్టోరీడ్ భవనంలో ఆహ్లాదకరమైన షాపింగ్ ఎక్స్పీరియన్స్ తో పాటుగా అతిపెద్ద పార్కింగ్ సౌకర్యం గల ఏకైక స్టోర్ తనిష్క్ అని ఫ్రాంచైసీ మేనేజింగ్ పార్టనర్ యశోద నారాయణ రావు మాట్లాడుతూ మీరు మెచ్చే అత్యద్భుతమైన బంగారు వజ్రాభరణాల శ్రేణి తనిష్క్ నందు అందుబాటులో ఉంచామనియు, ప్రత్యేకంగా కాకతీయ కలెక్షన్ లభిస్తుందనియు అక్షయ తతీయ నాడు కస్టమర్ల కోసం అహ్లాదకరమైన షాపింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామనియు, ముందస్తు ప్రీ బుకింగ్ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్టు వారు అన్నారు .అక్షయ తతీయ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 07 గంలనుండే స్టోర్ కస్టమర్ల కోసం తెరిచి ఉంటుందనియు వారు అన్నారు. బంగారు ఆభరణాల మేకింగ్ ఛార్జెస్ పై 20శాతంం వరకు తగ్గింపు వజ్రాభరణాల విలువపై 20శాతం తగ్గింపు కలదనియు అదేవిధంగా పాత బంగారు ఆభరణాల మార్పిడిపై పూర్తి విలువ పొందే సౌలభ్యం తనిష్క్ కల్పిస్తుందని వారు అన్నారు , ఇట్టి అవకాశాలను వినియోగించుకొని అక్షయ తతీయ పర్వదినం రోజు ఎనలేని శుభాలను పొందాలని వారు ఆహ్వానం పలికారు.

ప్రతీ గింజను కొనుగోలు చేయాలి : కాంగ్రెస్



నవతెలంగాణ-ఐనవోలు

అకాల వర్షంతో తడిసిన ప్రతీ ధాన్యపు గింజను నిబంధనల కు లోబడి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవిరెడ్డి, కొండపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ్మడపల్లి సుమన్‌లు అన్నారు. మండలంలోని కొండపర్తి ఐకెపి సెంటర్ వద్ద అకాల వర్షానికి తడిసిన ధాన్యపురాసులను సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్ ఇన్చార్జిని కలిసి గత ప్రభుత్వంలో జరిగిన ధాన్యపు కొనుగోలులో అక్రమాలు అన్యాయాలను, రైతుల శ్రమ దోపిడిలు పునరావత్తం కాకుండా ప్రతి తడిసిన గింజను ఎలాంటి షరతులు లేకుండా, నిబంధనలకు లోబడి ప్రతి గింజను కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కట్కూరి పరమేష్, మందల నరసింహారెడ్డి, బుర్ర కబీర్ దాస్, బిల్లా రణధీర్ రెడ్డి, మాదాసు సునీల్, కట్కూరి రమేష్ కట్కూరి దశరథం, కట్కూరి ఇంద్రసేన, ఆరూరి అశోక్, కట్కూరి సునీల్, మాదాసు బాబు, మూలవీరేశం, బరిగేల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడు సుధీర్‌కుమార్‌ను గెలిపించండి

40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి



నవతెలంగాణ-కాశిబుగ్గ

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ద్రోహులను ఓడించి ఉద్యమకారుడు డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను గెలిపించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుదీర్ ను గెలిపించాలని కోరుతూ గురువారం 40వ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వనం కుమార్, కోరే కష్ణ, అంకం దేవానంద్, మరుపల్ల గౌతమ్, రంజిత్, రాజన్ బాబు, వెంకటేశ్వర్లు, సాంబయ్య, మోహన్, రాజు, మధు, మల్లేశం, చంద్రకళ, సునీత, తదితరులు పాల్గొ

కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

మాజీ కార్పొరేటర్ బోడ డిన్న



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పార్లమెంట్ ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా గురువారం పశ్చిమ నియోజకవర్గంలో మాజీ కార్పొరేటర్లు బోడ డిన్న నాలుగో డివిజన్, తొమ్మిదవ డివిజన్ పదకొండవ డివిజన్లో విస్తతంగా ఇంటింటికి ప్రచారంచేయడం జరిగింది. ఈ సందర్భంగా బోడ డిన్న మాట్లాడుతూ పశ్చిమ ఎమ్మెల్యేనాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వరంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కడియం కావ్య డాక్టర్‌గా కడియం ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు ఇప్పటికే నిర్వహిస్తూ తండ్రి అడుగుజాడల్లో నడుస్తుందని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ అధ్యక్షులు వినయ్ కుమార్, అలువల కార్తీక్, తోట పవన్, కుర్షిత్, ప్రసాద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బందికి వసతులు కల్పించాలి

నవతెలంగాణ-నడికూడ

ఎన్నికల సిబ్బందికి ఎండ తీవ్రత నుంచి రక్షణ కల్పించడానికి ప్రతి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్ స్టేషన్‌లలో కూలర్లను ఏర్పాటు చేయాలని పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు.

టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్‌చైర్మన్‌గా శేఖర్‌రావు



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ కు చెందిన అడ్వకేట్ నిమ్మాని శేఖర్ రావు ను టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ గా నియమించినట్లు లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గురువారం మండల కేంద్రంలో ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి నియమించినట్లు పేర్కొన్నారు. శేఖర్ రావు నియామకం పట్ల పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ రావు స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

రాముని పేరుతో ఓట్లు బిక్షమెత్తుకుంటున్న మోదీ

కాంగ్రెస్ ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ కత్తి వెంకటస్వామి



నవతెలంగాణ-పర్వతగిరి

దేశంలో యువతకు ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి యువతను మోసం చేసిన మోసగాడు అని రాముని పేరు చెప్పుకుని ఓట్లను బిక్షమెత్తుకుంటున్న మోదీ ప్రజాద్రోహి అని పీఎం మోదీ అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్, పీసీసీ అధికార ప్రతినిధి కత్తి వెంకటస్వామి విమర్శించారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు ఏటా17లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చాడని, నల్లచట్టాలను తీసుకువచ్చి రైతులను మోసం చేశాడన్నారు. మహిళలను,విద్యార్థులను, ఉద్యోగస్తులను మోసం చేశాడని విమర్శించారు. ఇంజనీరింగ్ సర్వీస్ ను తీసేశాడని, ఎలక్టోరల్ బాండ్ల పేరుతో మెడికల్ మాఫియా, మైన్స్ మాఫియా, మనీ మాఫియాలో కుమ్మక్కై లక్షలకోట్ల అవినీతి పాల్పడ్డారన్నారు. శ్రీరాముని గుడి ఏ ప్రాంతం లో కట్టావో ప్రజలకు చెప్పాలన్నారు. రామాలయం ప్రతిష్టాపనలో దోషం ఉందని, సనాతన దర్మాన్ని పాటించలేదని, రామున్ని అవమానించినట్లే అన్నారు. అలాంటిది రాముని పేరు చెప్పుకొని ఎలా ఓట్లు అడుగుతున్నావన్నారు. హిందు దర్మంలో బార్య, భర్తలు కలిసి ప్రతిష్టాపన చేయాలనే నియమాన్ని ఉల్లఘించలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రపంచంలో మొట్టమొదటి సారి ఆర్టీఐ, పనికి ఆహారపథకం, రైతు రుణమాఫీ , ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, ఆరోగ్యశ్రీ, సామాన్యులకు కార్పోరేట్ విద్య పేదలకు భూములు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కేవలం ఏర్పాటు చేసిందన్నారు. మోదీ పదేండ్లలో చేసింది ఏమిలేదన్నారు. ఉద్యమ కాలంలో కేసీఆర్ నన్ను భగత్ సింగ్ అని ఉపయోగించుకుని వదిలేస్తే, ఆ సర్వీస్ ను చూసి నాకు సోనియా గాంధీఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందన్నారు.

నేను ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ లో క్రియాశీలకంగా పనిచేశానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చుడే కాదు,తెలంగాణ ఉద్యమాన్ని చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని ఒక గొప్ప ప్రజాస్వామిక విలువలు ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనన్నారు. ఎంపీ ఎన్నికల్లో వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ రావు, వరంగల్ ఎంపీ ఎలక్షన్ మెనేజ్మెంట్ కమిటీ కోఆర్డినేటర్లు జనార్దన్, రంజిత్, వినోద్, లీగల్ సెల్ స్టేట్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ఎంపీటీసీలు మహేంద్ర, సరోజన, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, నాయకులు సునిల్రావు, రాంచందర్, సుధాకర్,పోకల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అండగా కాంగ్రెస్ పార్టీ : డాక్టర్ కడియం కావ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

బీసీలకు అండగా కాంగ్రెస్ ఉంటుందని బీసీల ఆత్మీయ సమ్మేళనం లో కడియం కావ్య అన్నారు. హన్మకొండ పాతిమనగర్, వైష్ణవిగ్రాండ్ హెటల్ లో గురువారం నిర్వహించిన బీసీల ఆత్మీయ సమ్మేళనంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ నేతత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అండగా నిలుస్తుంది అని రాష్టంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించిన బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పినట్టే దేశంలోనూ బీజేపీకి బుద్ధి చెప్పాలి అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ ముందుకు వెళ్తుంది అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి దేశ ప్రజల స్థితిగతులను వారి జీవన విధానాలను పరిశీలించారు అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తాం అన్నారు. దేశ సంపదనను బీజేపీ ప్రభుత్వం కొంతమందికే పంచి పెడుతోంది అని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశ వ్యాప్తంగా జనగణన చేస్తాం అన్నారు. రాష్టంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించి వితంతువులకు పింఛను రెట్టింపు చేశాము అన్నారు. బీజేపీ రిజర్వేషన్లను తొలగించాలని కుట్రలు చేస్తోంది అని ఎయిర్‌పోర్టులు, బ్యాంకులు, పోర్టులను అమ్మేసి మోదీ ప్రభుత్వం అద్వానీ, అంబానీలకు ప్రయోజనం చేకూరుస్తున్నారు అని అన్నారు. బీసీ రిజర్వేషన్లను కూడా తొలగించాలని బీజేపీ ప్రభుత్వం చూస్తుంది అని బిజెపి కుట్రలు అడ్డుకోవాలి అంటే అది ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యం అని అందుకే రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు.



బీజేపీ మళ్ళీ అధికారంలోకి వస్తే దేశ ప్రజల బ్రతుకులు చీకటి మయం అవుతాయని ఇది తెలంగాణ కు గుజరాత్ కు మధ్య యుద్ధం అని అన్నారు. వర్ధన్నపేట లో చెల్లిని రూపాయి వరంగల్ లో చెల్లుతుందా అని బిజెపి అభ్యర్థిని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అటు మోదీకి ఇటు ఆరూరి రమేష్ కు దిమ్మతిరిగేలా ప్రజల సమాధానం చెప్పాలి అన్నారు. కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి చేసుకుందాం అని అందుకు నన్ను మీ ఇంటి బిడ్డగా మనస్పూర్తిగా ఆశీర్వదించి,13 వ తేదీన కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బైరి రవికష్ణ గౌడ్, ఉమ్మడి వరంగల్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో అభివృద్ధి సాధ్యం

కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరులో గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్తోనే అభివద్ధి సాధ్యమని తెలుపుతూ మే 13న జరిగే లోక్ సభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను గెలిపించాలని కోరారు. ఈ ప్రాంత సాగునీరు కోసం మంజూరైన నూట నాలుగు కోట్ల నిధులతో పనులు నత్తనడకన జరుగుతున్నాయన్నారు. ఆరు నెలల్లో ఆ పనులు పూర్తి చేసి ఎత్తిపోతల పథకం ద్వారా వేలేరు మండలంలోని ప్రతి ఎకరానికి నీరందిస్తానన్నారు. మండల కేంద్రంలో మండల కార్యాలయాల కోసం మండల కాంప్లెక్స్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. వేలేరు పీచర రోడ్డు వానాకాలం వర్షాలు పడకముందే నాణ్యత ప్రమాణాలతో రోడ్డును నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఈ ప్రాంత నాయకులమని పెద్ద మనుషులమని చెప్పుకుంటూ తిరుగుతున్న ఇద్దరు నాయకులు పల్లా, రాజయ్యలను పరోక్షంగా విమర్శిస్తూ ఈ ప్రాంత సాగునీటి కోసం మంజూరైన 104 కోట్ల గోదావరి ఎత్తిపోతల పథకంలో 6శాతం అనగా రూ.6 కోట్ల కమిషన్ తీసుకున్న వ్యక్తి ఒకరైతే, దళిత బంధు మంజూరు చేపిస్తానని ఈ ప్రాంత వందల మంది దళిత బిడ్డల వద్ద ఒక్కొక్కరి దగ్గర రెండు లక్షలు వసూలు చేసిన నాయకుడు మరొకరని పరోక్షంగా జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని, మాజీఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను ఉద్దేశించి మాట్లాడారు. వారిలాగా నేను అవినీతికి పాల్పడనని ఈ ప్రాంత అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం పని చేస్తానని, మండలంలోని ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తానని తెలిపారు. రాబోయే లోకసభ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి, బిజెపి పార్టీకి మధ్య జరిగే పోటీ మాత్రమేనని ఈ పోటీలలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.

బిజెపి పార్టీని ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో అధికారంలో 10 సంవత్సరాలు కొనసాగిన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధికి ఏం చేసిందని ప్రశ్నించారు. కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చిందా? బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఇచ్చిందా? మెడికల్ కాలేజీలు మంజూరు చేసిందా? కనీసం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఒక 1000 కోట్ల నిధులైన మంజూరు చేసిందా? ఏ ఒక్క పని చేయకుండా ఓట్లకువస్తున్నారని బిజెపికి తగిన గుణపాఠం తెలియజేయాలని తెలిపారు. బిజెపి గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తాం అంటున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహాలను కూలగొడతామంటున్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామంటున్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టి తెలంగాణను ఆగం చేస్తామంటున్నారు అటువంటి బిజెపి పార్టీ మనకు అవసరమా ఈ ప్రాంత అభివృద్ధికి ఒక పైసా కేటాయించని ఈ ప్రాంత అభివద్ధికి ఒక పని చేయని బిజెపికి ఓటు వేస్తారా మీరు ఆలోచించుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని కాదని మండలంలో ఏ ఒక్క అభివద్ధి పని జరగదని కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేస్తేనే మండల అభివద్ధి జరుగుతుందని తెలుపుతూ చేతి గుర్తుకు ఓటు వేసి డాక్టర్ కడియం కావ్యను లోక్సభకు పంపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు జుర్రు సంపత్, ఎంపిపి సమ్మిరెడ్డి, గుజ్జుల రాంగోపాలరెడ్డి, మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్, మాజీ ఎంపిటిసి, కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి, లక్ష్మణ్ నాయక్, మండలంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిదులు, మండల కాంగ్రెస్ నాయకులు, 14 గ్రామాల గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

నేటి నుండి శివ మార్కండేయ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ ఏకాదశ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ నెల 10 నుండి 13 వరకు నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్ కోరారు. ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల కరపత్రాలను చైర్మన్ సూర్య ప్రకాష్ విడుదల చేసిన సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ శాయంపేట గ్రామం నందు శివ కేశవుల ప్రతిష్ఠ జరిగిన సంవత్సరంలోపు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. ఆగమశాస్త్ర పద్ధతిని అనుసరించి కర్షనాది ప్రతిష్ఠాంతం ఉత్సవాంతం అను ప్రమాణం మేరకు ప్రతిష్ఠ జరిగి దశమ సంవత్సరాలు అవుతున్న సందర్భంలో వైశాఖ శుద్ధ తదియ శుక్రవారం ఈనెల 10 నుండి 13 వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

ఉత్సవ కార్యక్రమాలు ...

ఈనెల 10న అంకురార్పణ, 11న గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్విగ్వరణం, అగ్నిస్థాపన, బేరీతాడనం, ధ్వజారోహణం, మండల దేవతాపూజనం, ఎదుర్కోలు, 12న పంచామృత అభిషేకాలు, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, పర్వత వర్ధిని సమేత శివ మార్కండేయ స్వామి కళ్యాణ మహోత్సవాలు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 13న షష్టి సుదర్శన హోమం, చండీ హోమం, పూర్ణాహుతి, ధ్వజవరోహణం, ఉత్సవ పరిసమాప్తి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాసాని లక్ష్మీనారాయణ, సదాశివుడు, వెంకటేశ్వర్లు, వనం సదానందం, బాల్ని తిలక్ బాబు, బాసాని బాలకృష్ణ, మల్లికార్జున్, మామిడి రవి తదితరులు పాల్గొన్నారు.

విజయ డైరీ పాడి రైతులకు ప్రోత్సాహం అందించాలని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విజయ డైరీ పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని వరంగల్ జిల్లా పాడి రైతుల అధ్యక్షులు ఇరుకు దేవేందర్ రావు అన్నారు. హనుమకొండ లోని గురువారం ములుగు రోడ్డు సమీపంలో విజయ కాకతీయ పాడి రైతుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో దేవేందర్ రావు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వం ప్రకటించిన పాలు లీటర్‌కు రూ.5లు అదనపు ప్రోత్సాహం వెంటనే ఇప్పించి రైతులకు చెల్లించి సహకరించాలన్నారు.పాల బిల్లు 15 రోజులకు ఒకసారి బిల్లు చెల్లించాలని, టెక్నికల్ ఇన్‌పుట్ ద్వారా కమిటీకి డబ్బులు తక్షణమే ఇవ్వాలని, పాడి రైతులు వరంగల్ మిల్క్ షెడ్ నర్సంపేట, తొర్రూరు పాల శీతలీకరణ కేంద్రాల భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం తక్షణమేచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.రత్నాకర్‌రావు, ఉపాధ్యక్షులు రోసాల సమ్మయ్య కోశాధికారి పరుచూరి నరేంద్ర, సహాయ కార్యదర్శి, పి.మహేందర్, కే.సాంబయ్య, భూక్య తిరుపతి పాల్గొన్నారు.

అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో పార్లమెంట్ ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోసం ఉపాధి హామీ పనుల వద్ద ప్రజలను కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నారాగాని శ్రీనివాస్, కార్యదర్శి రావుల కిషన్, మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు, మాజీ ఉప సర్పంచ్ కిన్నెర మని, సీనియర్ నాయకులు సంఘని వేణు, గోనెల శరత్, యూత్ నాయకులు దురిశెట్టి రేవంత్, నారగాని రాకేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు దుప్పటి మొగిలి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొడిశాల రంజిత్, నాగవెల్లి శ్రీనివాస్, దుప్పటి రమేష్, రామ్ చందర్ కోరారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బారసాల

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన ఉయ్యాలలో బారసాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, ఉమెన్ హబ్ అధికారి మానస ఆధ్వర్యంలో గ్రామంలోని దానబోయిన రాజు, వర్షిత కుమార్తెకు బారసాల కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులకు, పాపకు వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మధుర, రేవతి, సరిత, తల్లులు, గర్భిణీలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

వడగళ్లతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

ఇటీవల కురిసిన వడగళ్ల వానతో వంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బిఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్ గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కురిసిన వడగళ్ల వానకు చేతికి అంది వచ్చిన పంటకు నష్టం వాటిల్లడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి పంట సాగు చేసిన రైతులు ఈ వర్షాలతో కోలుకోలేని దెబ్బ పడిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి రెవెన్యూ వ్యవసాయ అధికారులతో సమగ్ర సర్వే చేపట్టి నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతుల పక్షాన ఉద్యమాలు చేస్తామని సుమన్ హెచ్చరించారు.

చేతిపంపు మరమ్మతు చేయించాలని వినతి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని తాళ్లకుంట చెరువు ఎర్రబావి గడ్డ పక్కన ఉన్న చేతిపంపును వెంటనే మరమ్మతు చేసి వినియోగంలోకి తేవాలని గురువారం దళిత సంఘం నాయకులు మారపల్లి సుధాకర్ పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ కు వినతిపత్రం అందజేశారు.

మండలంలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-దామెర

మండలంలోని దామెర, వెంకటాపూర్, దుర్గంపేట, ఊరుగొండ, సింగరాజుపల్లి, కోగిల్వాయి, లాదెళ్ల, పులుకుర్తి ,పసరుగొండ, ఒగ్లాపూర్ మొదలైన మండలంలోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ గ్రామ కమిటీలు, ఎంపీటీసీలు విస్తతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ ప్రజలను ఆకట్టుకునే విధంగా ప్రచారాలను కొనసాగిస్తున్నారు. ఒగ్లాపూర్‌లో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న చెరువు వద్దకు వెళ్లి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలని వారిని అభ్యర్థిస్తూ ఈ సందర్భంగా కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.


ఈ కార్యక్రమంలో కేతి పెళ్లి శ్రీధర్ రెడ్డి, రాజిరెడ్డి, కిన్నెర రమేష్, కిన్నెర రామస్వామి, కిన్నెర రాజు తదితరులు పాల్గొన్నారు.

కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించండి

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కడియం కావ్య ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గురువారం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యం లో నాయకులు, కార్యకర్తలు చౌటపల్లి, చింత నెక్కొండ గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతానెక్కొండ గ్రామ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, నాయకులు చల్ల వెంకన్న, చలపతిరావు, మహమ్మద్ అలీ, కిషన్ నాయక్, మండల నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. తురుకల సోమారం, జమాల్ పురం, కొంకపాక, శ్రీనగర్, చౌటపల్లి, ఏనుగల్, కల్లెడ, హట్యా తండా పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

డాక్టర్ కడియం కావ్యకే మద్దతు



నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కడియం కావ్య కే తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి మద్దతు ఉంటుందని కూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ తెలిపారు. గురువారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో మాదిగ సంఘాల మహా కూటమి మీడియా సమావేశంలో కిరణ్ కుమార్‌మాదిగ మాట్లాడుతూ గత పదేళ్లుగా మాదిగలను వంచించి మోసం చేసి ఉప ముఖ్యమంత్రిగా డాక్టర్ తాటికొండ రాజయ్యను 6 నెలలు కూడా కొనసాగకుండా కుట్రపూరితంగా నిర్లక్ష్యంగా బర్తరఫ్ చేసిన బీఆర్ఎస్ పార్టీని ఓడించి దళితుల పక్షపాతి అయిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడంలో తెలంగాణ మాదిగలు ప్రముఖ పాత్ర వహించారని, దగాకోరు బీజేపీ మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సి వర్గీకరణ వందరోజుల్లో చేస్తామని పదేళ్లుగా మోసం చేసిన తీరును ఎండగడుతూ బీఆర్ఎస్-బీజేపీ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహాకూటమి ముఖ్య సలహాదారు బొట్ల బిక్షపతి మాదిగ, సంగీతపు రాజలింగం మాదిగ, కళ్యాణ్ ప్రేమ్‌రాజ్, మోచి, గోవింద నరేష్‌మాదిగ, కట్టా స్వామిమాదిగ, మున్నగి రఘు మాదిగ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం మే 10, 2024 www.navatelangana.com

మల్లికార్జున్‌గౌడ్‌కు ఎమ్మెల్యే గండ్ర, సీఐ నరేష్ కుమార్ పరామర్శ

నవతెలంగాణ-గణపురం

కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ ను గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ పరామర్శించారు. మల్లికార్జున్ గౌడ్ సతీమణి మామిండ్ల లీల బుధవారం అకాల మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.





కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఆహ్వానించిన మంత్రి

నవతెలంగాణ-మహదేవపూర్

మండలం పరిధి బొమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం బొమ్మాపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెన్నపురెడ్డి భాస్కర్ రెడ్డి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ మడక శ్రీలత - తిరుపతి రెడ్డి, బీజేపీ గ్రామ అధ్యక్షులు వేమూనూరి రవీందర్‌రెడ్డి పోటు శేఖర్ రెడ్డి, సోమనపెళ్ళి సతీష్ రెడ్డి, ఎనగంటి సంతోష్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఐటీ, శాసన సభ వ్యవహారాల మాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబ ఆయన నివాసంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శ్రీధర్ బాబు వారితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానిక, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ గెలుపుకోసం కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుచీర్ల చెంద్రశేఖర్ రెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులుమడక వెంకటరెడ్డి, పుప్పిరెడ్డి వెంకటరెడ్డి, ఆర్ఎంపీ పీఎంపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివ్వరాపు నారాయణ, పుప్పిరెడ్డి దేవేందర్ రెడ్డి, శనిగరం రాజిరెడ్డి, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు పుప్పిరెడ్డి రంజిత్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జి శనిగరం శ్రీకాంత్ రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

మంథనిలో మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, ఎంపీటీసీ మమత నాగరాజు ఆధ్వ ర్యంలో గురువారం బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇమ్రాన్ కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. పార్టీ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్ సడవలి, జానీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ త్వరలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవ పూర్ మండల ఎస్సీ సెల్ అద్యక్షులు లేతకరి రాజబాబు ఆధ్వర్యంలో సంద్రుపల్లి, పల్గుల గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబు నాయకత్వంలోపెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడాల శ్రీనివాస్ చంద్రుపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ యూత్ నాయకులు రవచందర్ రావు, కొండ గొర్ల సంతోష్, సీనియర్ నాయకులు బాల మల్లు, పలుగుల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే గడ్డం వంశీ కృష్ణ గెలుపు కోసం సూరారంలోని ఉపాధికూలీలతో ప్రచారం చేప ట్టారు. గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి, సీనియర్ కాంగ్రె స్ పార్టీ నాయకులు మడక ప్రతాపరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్,మాజీ సర్పంచ్ చుక్క మల్లయ్య, సీనియర్ నాయకులు ఎల్లంకి రవీందర్, ఓడేటి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోదెడు గ్రామంలో ...

మహదేవపూర్ ఉమ్మడి మండలం మోదెడు గ్రామంలో గురువారం మహాదేవపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వామన్ రావు వరప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి చేకుర్తి శంకరయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతు పార్లమెంట్ అభ్యర్థి శ్రీ గడ్డం వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

ఇసుకను లోతుగా తోడితే చర్యలు

నిబంధనలు అతిక్రమించొద్దు
విజిలెన్స్ ఏజీ హరిచంద్రప్రసాద్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఇసుక క్వారీల యజమానులు ఇష్టానుసారంగా గోదావరిలో అతి లోతుగా ఇసుక తవ్వకాలు చేపడితే చర్యలు తీసుకుంటామని ఇసుక క్వారీలను సీజ్ చేస్తామని విజిలెన్స్ ఏజీ హరిచంద్ర ప్రసాద్ హెచ్చరించారు. ఇసుక క్వారీ యజమానులు నిబంధనలు అతిక్రమించి ఇసుకతోడుతున్నారని సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు గురువారం విజిలెన్స్ ఇన్విరాల్మెంట్ ఏజీ హరి ప్రసాద్‌తో పాటు ఇతర అధికారులు ఆకస్మికంగా ఏటూరునాగారంలోని గారపోశాలు, వల్స సదానందం, మోరవెనిని ప్రభాకర్‌రావుకు చెందిన



మూడు ఇసుక క్వారీలను తనిఖీ చేశారు. ఇసుక తవ్వకాలు లోతుగా తీయడం వల్ల భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా పట్టా భూములు ఎక్కడి వరకు హద్దులు ఉన్నాయో అక్కడి వరకే ఇసుకను తవ్వకాలు జరపాలని ఆదేశించారు. రోజుకు ఎన్ని లోడ్‌ల లారీల తరలిస్తున్నారని ఆరా తీశారు. ఇసుకను తోడితే భూమి రావాలని కానీ నీరు వస్తుంది అంటే తవ్వకాలు లోతుగా ఉన్నాయని తెలిపారు. లోడింగ్, అన్‌లోడింగ్ వివరాలను తెలుసుకున్నారు. టీఎస్ఎండీసీ సిబ్బంది ఎంత మంది ఉంటున్నారని, వారి పనితీరు ఎలా ఉందని పరిశీలించారు. లోడింగ్‌కు అన్‌లోడింగ్, ఇసుక లారీపై లెవలింగ్‌కు కూడా డబ్బులు తీసుకుంటున్నట్లు లారీల డ్రైవర్లు అధికారులకు వెల్లడించారు. ఇసుక తవ్వకాలు జరిపిన లోతులను కొలతలు వేశారు. అలాగే హద్దులు ఎక్కడైనా దాటినట్లు ఆనవాళ్లను తనిఖీలు చేశారు. నిబందనలకు లోబడి ఇసుక క్వారీలను నడిపించాలని ఆదేశించారు. అతిక్రమిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఏడీ మైనింగ్ జయరాజ్, ఏడీ మైన్స్ సర్వేయర్ శైలజ, ఏడీ ఆర్ఐ రామ్మూర్తి, గిర్దావర్(ఆర్) కిరణ్‌కుమార్, మండల సర్వేయర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో దొంగలు

రెండు మోటార్ సైకిళ్ళు, కత్తి, 51 కిలోల కాపర్ తీగ, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

దేవాదుల పంప్‌హౌజ్ సబ్ స్టేషన్‌లో రాగి తీగను దొంగలించిన దొంగలను ఏటూరునాగారం సీఐ మండల రాజు, కన్నాయిగూడెం ఎస్సై సురేష్‌లా ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం పస్రాపురం క్రాస్‌వద్ద పట్టుకున్నట్లు ఏఎస్పీ మహేష్ గీతె బాబాసాహెబ్ తెలిపారు. గురువారం ఏటూరునాగారంలో పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్పీ మీడియాకు వివరాలు అందజేశారు. మంగపేట మండలం కమలాపురం నుంచి రెండు ద్విచక్ర వాహనాలపై ఐదుగురు వస్తుండగా అనుమానాస్పదంగా ఉండడంతో అదుపులోకి తీసుకొని విచారించారు. అందులో పాత నేరస్తుడు నిమ్మల వినయ్ కుమార్ ఉన్నాడు. అతని వద్ద ఒక



కత్తి లభించడంతో మిగతా వారి వద్ద తనిఖీలు చేపట్టారన్నారు. అనుమానంతో వారిని విచారించగా ఈనెల 3న అర్ధరాత్రి దేవాదుల పంపు హౌస్ వద్ద ఉన్న గంగారం విద్యుత్ సబ్ స్టేషన్‌లోకి ప్రవేశించి సిబ్బందిని కొట్టి, బెదిరించి అక్కడ ఉన్న కాపర్ వైర్ సుమారు 300 మీటర్లు, రూ.50వేలు విలువ తీగలను ఎత్తుకెళ్లిన్నట్టు తెలిపారు. కాపర్ వైర్ ను కమలాపురం లో కాల్చి తీగను మంగపేట మండలం బోరునర్సాపురంలోని పాత ఇనుప సామాను కొనుగోలు చేసే వ్యాపారి దండుగుల లక్ష్మయ్యకు రూ. 500కు కిలో చొప్పున విక్రయించారు. 51 కిలోల కాపర్ తీగకు లక్ష్మయ్య రూ.25,500 ఐదుగురికి అందజేశాడు. ఆడబ్బులతో నిమ్మల వినయ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించి జల్సాలు చేసినట్లు నిందుతులు ఒప్పుకున్నారు. ఏ1 ముద్దాయి మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన నిమ్మల వినయ్‌కుమార్, ఏ2 ఎస్‌కే. పాషా, ఏ3 పండి మాధవరావు, ఏ4 మంగపేట మండల మల్లూరు గ్రామం మొట్లగూడెం ప్రాంతానికి చెందిన పొలుగుపల్లి సాయికిషోర్, కమలాపురం గ్రామానికి చెందిన ఏ5 బోయిల్ల శశిలతోపాటు రాగి తీగను కొనుగోలు చేసిన ఏ6 ముద్దాయి దండుగుల లక్ష్మయ్యపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చినట్లు వెల్లడించారు. నిందితుల నుంచి రెండు మోటారు సైకిళ్లు, కత్తి, 51 కిలోల కాపర్ తీగ, 6 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో ములుగు ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాత్ర కీలమైందని, స్థానిక సీఐ రాజు, కన్నాయిగూడెం ఎస్సై సురేష్‌లను ఏఎస్పీ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామ సమీపంలో గట్టమ్మ దేవాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. మహా ముత్తారం సబ్ ఇన్స్పెక్టర్ మహేంద్ర కుమార్ కథనం ప్రకారం స్తంభంపెల్లి గ్రామ సర్పంచ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జాడి రాజయ్య, భార్య, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు కీర్తి భాయ్ ఇద్దరూ కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కారులో పెగడపల్లి గ్రామానికి వెళ్తున్నారు. జాడి రాజయ్య భార్య కీర్తి భాయ్ ఇద్దరు భార్యాభర్తలు కారులో స్వయంగా డ్రైవింగ్ చేస్తూ వెళ్తుండగా కారు అదుపుతప్పి బోల్తా పడింది.రోడ్డు కిందికి కారు దూసుకెళ్లడంతో కారులో ఉన్న మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు జాడి కీర్తి భాయి అక్క డికక్కడే మృతి చెందారు. డ్రైవింగ్ చేస్తున్న సర్పంచ్ జాడి రాజ య్య తీవ్ర గాయాల పాలవడంతో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించినట్లు తెలిపారు. పెగడపల్లికి వెళ్లే ముందు మండలంలోని యామనపల్లి వద్ద పలువురుతో మాట్లాడారు. కొద్దిసేపటికి ఈ ప్రమాదం జరిగి జాడి కీర్తి బాయ్ మరణించడంతో మండల కాంగ్రెస్ పార్టీలో విషాదం అలుముకుంది. కారు



ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని కాటారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రావు సందర్శిం చారు. రోడ్డు ప్రమాదం జరిగిన పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.